
# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



ఏలూరు | సంపుటి:01 | సంచిక:95 | బుధవారం | ఏప్రిల్ 02, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Eluru, Kadapa, Kakinada, Vijayawada, Ananthapuramu, Circulated at AndhraPradesh & Telangana




2

# రాజశేఖరా... లాఠీ ఝుళిపించ లేరా...?

## బెజవాడ మీడియా మాఫీయాను మట్టు బెట్టలేరా...?




-ఓ సీపీసారు తగిన చర్యలు చేపట్టారా..

ఎఫ్ ఐ ఆర్ లు దేనికోసం అవుతు న్నాయి...
-కుటుంబ కలహాలు... భాగస్వామ్యము వేరు...
-బెదిరింపు, బ్లాక్మెయిల్ ,దందా,దాదగిరి లు కేసులెన్ని ఉన్నాయో చూడరా

-నకిలీల బెడదను తరిమి కొట్టలేరా...
-అక్రిడేషన్ ఐడి కార్డ్ ఉంటే జర్నలిస్టులు కారుగా...
-అక్రిడేషన్స్ అంగట్లో సరుకుగా మారాయి...
-అందుకే ఆకతాయిలు కూడా అక్రిడేషన్స్ చూపిస్తున్నారు...
-బెజవాడ రాజధానికి ప్రధాన కేంద్రం..
-అందుకే గట్టి చర్యలు చేపట్టండని కోరేది...
-ఎవరు అసలు...ఎవరు కొసరన్నది బైటికి తీయలేరా...
-ఉమామహేశ్వరుడి కాస్త ఉగ్ర రూపం దాల్చితే చాలదా...
-మీరు ఊ అంటే ఊరు వదిలి పారిపోరా ఉత్తుత్తి వారు...
-ఆనాడు నక్షలిజం కూడా ఇంతలా ప్రమాదం తల పెట్టలేద నుకుంటా...
-అక్షరంరాని వారు కూడా ఐడి కార్డుతో హాల్ చల్ చేస్తుంటే...
-మీరిచ్చిన బ్యాగులు కూడా అసలకంటే కోసరేకే
-పోలీస్ గ్రూప్ లో ఉన్న వారు అసలా కోసరా...?
-మీ కార్యాలయంలోనే ఇంత నిర్లక్ష్యం ఉంటే ఎలా సారు..
-గ్రూపే కదా అనుకుంటున్నారా అదే పెద్ద గందరగోళం సృష్టిస్తుంటే...

# పేదల కోసం సంపద సృష్టిస్తాం

-పేదరికం నిర్మూలనకే పీ4 బటన్లు నొక్కామంటున్నారు.. వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానం
-అనవసర విమర్శలు చేసే వారిని ప్రజలు నిలదీయాలి
-ఈ నెలలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్
- స్కూళ్లు తెరిచే నాటికి నియామకాలు పూర్తి
-ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

**పర్చూరు నియోజకవర్గం, కొత్తగొల్లపాలెంలో పేదల సేవలో పాల్గొన్న సీఎం లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేత**



ప్రజాభూమిప్రతినిధి,బాపట్ల :

సంపద సృష్టించగా వచ్చిన ఆదాయాన్ని పేద ప్రజలకు ఖర్చు చేస్తామని, పేదరికం నిర్మూలనకే పీ4 విధానానికి శ్రీకారం చుట్టామని సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలే ముందు ఆ తర్వాతే మిగిలిన వాటికి ప్రాధాన్యత ఇస్తామన్నారు. మంగళవారం బాపట్ల జిల్లా పర్చూరు నియోజకవర్గంలో పేదల సేవలో కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేసి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక సభలో ప్రసంగించారు. వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానంబటన్లు నొక్కామని కొందరు గొప్పగా చెప్పుకుంటున్నారని వారు నొక్కిన బటన్లు మనమిచ్చే పెన్షన్లతో సమానమని అన్నారు. అనవసర విమర్శలు చేసేవారిని ప్రజలు నిలదీయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నుముక. రాష్ట్రంలో టీడీపీ ఇంత బలంగా ఉందంటే అందుకు వెనుక బడిన వర్గాలే కారణం. 43 ఏళ్లుగా టీడీపీ జెండా మోసింది బలహీన వర్గాలే . బెదిరించినా భయపడకుండా ఎదురొడ్డి పోరాడారు. జెండా మోశారు. పార్టీని ఆదుకున్న వెనుకబడిన వర్గాలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా పైకి తీసుకొచ్చే బాధ్యత నేను తీసుకుంటాను. అసమర్థ ప్రభుత్వంలో అప్పులే మిగిలాయిగత ప్రభుత్వ అసమర్థ పాలన ఎలా ఉందో అందరం చూశాం. రాష్ట్రాన్ని సర్వనాశం చేసిపోయారు. రూ. 10 లక్షల కోట్ల అప్పు వారసత్వంగా వచ్చింది. ఓవైపు సంక్షేమం, అభివృద్ధి చేస్తూనే మరోవైపు అసలు, వడ్డీ రెండూ కట్టాలి. సంపద సృష్టించి ఆదాయం పెంచి దాన్ని నిరంతరం పేదలకే ఖర్చు పెడతానని హామీ ఇస్తున్నాను. రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు మిత్రులు పవన్ కల్యాణ్ , నేనూ , బీజేపీ జతకట్టాం. ఇచ్చిన హామీలన్నీ అమలు చేసుకుంటూ ముందుకు వెళ్తున్నాం. పేదల కళ్లలో ఆనందం చూస్తున్నానేను ముందుండి నడిపించాలనే ఉద్దేశంతో ప్రతి నెలా స్వయంగా పింఛన్ల పంపిణీలో పాల్గొంటున్నాను.

మిగతా 2లో

# లింగమయ్య కుటుంబానికి అండగా ఉంటాం

## వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి:

శ్రీ సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజక వర్గం, రామగిరి మండలంలోని పాపిరెడ్డిపల్లిలో టీడీపీ నేతల చేతిలో దారుణ హత్యకు గురైన వైయస్సార్‌సీపీ కార్యకర్త కురుబ లింగమయ్య కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. లింగమయ్య భార్యతో పాటు, ఆయన ఇద్దరు కుమారులు శ్రీనివాసులు, మురళితో వైయస్ జగన్ ఫోన్‌లో మాట్లాడారు. లింగమయ్య హత్యకు సంబంధించిన వివరాలు ఆరా తీశారు. ఉగాది పండగ రోజు గుడికి వెళ్లి వస్తుండగా, దారి కాచిన టీడీపీ గుండాలు దాదాపు 20 మంది తమ తండ్రిని దారుణంగా హతమార్చారని వారు తెలిపారు.పార్టీ తప్పకుండా అండగా ఉంటుందని, ఆదుకుంటుందని ఫోన్‌లో పరామర్శ సందర్భంగా వైయస్ జగన్, లింగమయ్య కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఏ మాత్రం అధైర్యపడొద్దని, వచ్చే వారం స్వయంగా తాను వస్తానని వైయస్ జగన్ చెప్పారు. కాగా, గ్రామంలో తమకు రక్షణ లేదని, స్థానిక ఎస్‌ఐ పూర్తిగా ఏకపక్షంగా వ్యవహరిస్తూ, తమను భయాందోళనకు గురి చేస్తున్నారని లింగమయ్య కొడుకు ప్రస్తావించారు. స్పందించిన వైయస్ జగన్, పార్టీ జిల్లా నేతలు, లీగల్‌సెల్‌ను అప్రమత్తం చేస్తామని, వారు తగిన రక్షణ కల్పిస్తారని ధైర్యం చెప్పారు. 'మీ కుటుంబానికి ఏం జరిగినా చూస్తూ ఊర్కోం. పూర్తి అండగా నిలుస్తాం. అన్ని విధాలుగా ఆదుకుంటాం. ఏ మాత్రం భయపడొద్దు. ధైర్యంగా ఉండండి' అని వైయస్ జగన్, లింగమయ్య కుటుంబానికి భరోసా ఇచ్చారు.

## మంగళగిరిలో 3 వేల మందికి ఇళ్లపట్టాలు.. హామీ నెరవేర్చనున్న లోకేశ్





2

## కాంగ్రెస్ పాలన చాలా వింతగా ఉంది: కేసీఆర్

రజతోత్సవ సభకు జనం ఆతృతతో ఎదురు చూస్తున్నారన్న కేసీఆర్

## వల్లభనేని వంశీకి మరోసారి రిమాండ్ పొడిగింపు



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి కోర్టు మరోసారి రిమాండ్ పొడిగించింది. ఆత్కూరు పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో ఏప్రిల్ 15 వరకు రిమాండ్ పొడిగిస్తూ గన్నవరం కోర్టు నేడు ఉత్తర్వులు జారీ చేసింది. ఓ భూ వివాదంలో పోలీసులు వంశీపై కేసు నమోదు చేయడం తెలిసిందే. తన భూమిని దౌర్జన్యంగా స్వాధీనం చేసుకున్నారంటూ శ్రీధర్ రెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు చేయడంతో ఈ కేసు నమోదు చేశారు. ఈ కేసులో వంశీని ఇప్పటికే పోలీసులు ఒక రోజు కస్టడీలోకి తీసుకుని ప్రశ్నించారు. వల్లభనేని వంశీ అటు గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి కేసు, టీడీపీ ఆఫీసులో పనిచేసే సత్యవర్ధన్ అనే కంప్యూటర్ ఆపరేటర్ ను కిడ్నాప్ చేసిన బెదిరించిన కేసులోనూ నిందితుడిగా ఉన్నారు.

## ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు

-కొత్త రకం రేషన్ కార్డులు ఇవ్వనున్న ప్రభుత్వం
-ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు ఇస్తామన్న మంత్రి నాదెండ్ల
-దీపం-2 రెండో విడత సిలిండర్ బుకింగ్



ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రేషన్ కార్డులపై ఏపీలోని కూటమి ప్రభుత్వం వినూత్న నిర్ణయం తీసుకుంది. ఇకపై రేషన్ కార్డులు ఏటీఎం కార్డు సైజులోనే వస్తాయని రాష్ట్ర ఆహారం, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. మే నెల నుంచి ఈ కొత్త రకం రేషన్ కార్డులు జారీ చేస్తామని చెప్పారు. ఈ-కేవైసీ పూర్తయ్యాక కొత్త రేషన్ కార్డులు జారీ ఉంటుందని తెలిపారు. ఇందులో కుటుంబ సభ్యుల జోడింపు, తొలగింపు, స్ప్లిట్ కార్డులకు ఆప్షన్లు ఉంటాయని మంత్రి నాదెండ్ల వివరించారు. క్యూఆర్ కోడ్, ఇతర సెక్యూరిటీ ఫీచర్లతో ఈ కొత్త తరహా రేషన్ కార్డులు రూపొందిస్తున్నట్టు వెల్లడించారు. ఈ-కేవైసీ పూర్తయ్యాక ఎంతమందికి కార్డులు ఇవ్వాలో స్పష్టత వస్తుందని అన్నారు. దీపం-2 పథకంలో ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై మంత్రులతో చర్చించిన సీఎం రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

హైదరాబాద్‌లోని కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని భూముల వ్యవహారంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో చర్చించారు. సుమారు 400 ఎకరాల భూములను పరిరక్షించాలని ప్రతిపక్షాలు, విద్యార్థి సంఘాలు, హెచ్‌సీయూ విద్యార్థులు నిరసనలు తెలుపుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి ఈ సమావేశం ఏర్పాటు చేశారు.సమావేశానికి అందుబాటులో ఉన్న మంత్రులు హాజరయ్యారు. వారి నుంచి ప్రస్తుత పరిస్థితులపై ముఖ్యమంత్రి ఆరా తీశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.ఇదిలా ఉండగా, కంచ గచ్చిబౌలి భూములపై హైకోర్టులో పిల్ దాఖలైంది. ఈ ప్రాంతాన్ని జాతీయ ఉద్యానవనంగా ప్రకటించాలని వన ఫౌండేషన్ ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలు చేసింది. దీనిని అత్యవసరంగా విచారణకు స్వీకరించాలని ఫౌండేషన్ తరఫు న్యాయవాది కోర్టును కోరారు. రేపు విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది.

# రాజశేఖరా...లాఠీ ఝుళిపించ లేరా...?

(రామమోహన్ రెడ్డి,సంపాదకులు)

జర్నలిజం అంటే ప్రజలకు సమాచారం అందించడం, ముఖ్యంగా వార్తలు, సంఘటనలు, వాస్తవాలు మరియు ప్రజల అభిప్రాయాలను సేకరించి, ధృవీకరించి, విశ్లేషించి, పంపిణీ చేయడం. జర్నలిజం అనేది ఒక వృత్తి, దీనిలో వార్తలను సేకరించడం, రాయడం, సవరించడం, ఫోటోలు తీయడం లేదా వార్తలను ప్రసారం చేయడం వంటి పనులు ఉంటాయి. పాత్రికేయపరంగా వ్రాసేటప్పుడు ఖచ్చితత్వం, సంక్షిప్తత మరియు స్పష్టత వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలి. అలాగే పత్రికొక్కటున్న పదివేల సైన్యము, పత్రికొక్కటున్న మిత్రకోటి, ప్రజలకు రక్ష లేదు పత్రిక లేనిచో... ” అని చెప్పిన పత్రికా సైన్యాధ్యక్షుడు నార్ల వెంకటేశ్వరరావు. పత్రికను పైకి తేవడానికి నార్ల అనేక కొత్త ఒరవడులు ప్రవేశపెట్టారు కానీ నేడు నేటి వర్ధమాన పరిస్థితులలో పత్రికలన్న పత్రికా విలేకరులన్న చాలా చులకన గా చూసే పరిస్థితి దాపురించింది. కారణం పవిత్రమైన పత్రికా రంగంలోకి పరువు తక్కువ పనికి మాలిన మనస్తత్వం కలిగిన వ్యక్తులు రావడం మూలానా ఈ రోజు పత్రికా రంగం అంటే హీనంగా చూసే స్థాయికి దిగజారీ పోయింది. ఇటీవల చోటు చేసుకున్న పరిణామాలు చూస్తే జర్నలిజం మరింత దిగజారిపోయింది.కేవలం విజయవాడ లాంటి మహా నగరంలో పత్రికల .ముసుగులో చేస్తున్న పాడు పనులు అన్ని ఇన్నీ కావు. అంతర్జాతీయ స్థాయి రాజధాని అమరావతి నిర్మాణం సాకారం అవుతున్న వేల అనేక రకాలుగా అభివృద్ధి చెందుతున్న బెజవాడ నగరంలో అక్రమ నిర్మాణాలు బోలెడు జరుగుతున్నాయి. అలాగే పేదలకు పట్టేడన్నము పెట్టె పిడిఎస్ రైస్ పక్కాగా పక్కదారి పడుతున్నాయి. సంపన్నులు తమ విలాసవంతమైన జీవితం కోసం స్పా ముసుగులో వ్యభిచార ముఠాలను ఆశ్రయిస్తున్నారు. ఇలా అనేక రకాల అసాంఘిక కార్యకలాపాలు, అవినీతి ,అక్రమ రవాణా ఉండటం తో ఏదో ఒక ఐడి కార్డు మెడలో ధరించి దనార్జనే ధ్యేయంగా దండుకోవడానికి దండు ప్యాలెం బ్యాచ్ లాగా గుంపులు గుంపులు గా బయలుదేరి అందిన కాడికి దోచుకుంటున్నాయి.ఇలా జరుగుతున్న నేపద్యంలో బెజవాడ భవాని పురం పోలీస్ స్టేషన్ టార్గెట్ గా కొందరు గ్రూపు లు గా విడిపోయి సామాజిక మద్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేయగా నాటి పోలీస్ కమిషనర్ రామకృష్ణ, ప్రస్తుత భవాని పురం సీఐ ఉమామహేశ్వరరావు బైన్డోవర్ కేసులు పెట్టి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా ఉక్కుపాదం మోపారు.అయితే ఇందులో ఒక వర్గం మౌనం గా ఉన్న రెండో వర్గం తన ప్రవర్తనలో ఏ మాత్రం మార్పు రాకుండా అదే ధోరణిని కొనసాగిస్తూనే ఉంది.ఇటీవల కాలంలో బ్రతుకు దెరువు కోసం వచ్చి తన సామాజిక వర్గాన్ని ఉపయోగించుకుని కేవలం కార్పొరేషన్ లో ఉన్న అవినీతి అధికారులు ఇచ్చే అవినీతి సొమ్ముతో అనేక అంతస్తుల భవనం నిర్మించు కున్న అతని బుద్ది మారక అదే అవినీతి కోసం అర్రులు చాచుతూ అనేక అసత్యపు వాయిస్ లు వినిపిస్తూ ఉండగా అతనిపై కూడా నిఘా వర్గాలు ఓ కన్నేసి ఉంచినట్లు సమాచారం అందుతోంది. ఇన్ని రకాలుగా జరుగుతున్న నేపద్యంలో నకిలీ పోలీస్ ,యూట్యూబ్ ముసుగులో అక్రమాలు పాల్పడుతున్న తరుణంలో భవానిపురం సీఐ వారి బెండు తీసి బొక్కలో వేయడం జరిగింది. ఇది ఇలా ఉండగా కొత్త పేట పోలీస్ స్టేషన్ పరిధిలో తానొక్కడే ఒరిజినల్ వీలేకరని కొండపై ఇంటి నిర్మాణం చేసుకుంటున్న ఓ మహిళపై బెదిరింపులకు దిగితే కొత్త పేట సీఐ కొండలరావు అతని కోరలు పీకి కేసు కట్టడం జరిగింది. ఈ కేసులో భవాని పురం బైన్డోవర్ కేసులో ముద్దాయిగా ఉన్న ఒక వర్గం ప్రమేయం తోనే ఇదంతా జరిగి మీడియా సమావేశంలో కూడా కొత్తపేట పోలీసులపై దుష్ప్రచారం చేయించగా ఎమ్మెల్సీ ఎన్నికల,ముఖ్యమంత్రి పర్యటనలలో బిజీగా ఉన్న నగర పోలీస్ కమిషనర్ రాజశేఖర్ బాబు కాస్త వేచిచూసిన ప్రస్తుతం నిఘావ్యవస్థ ద్వారా మొత్తం సమాచారం తెప్పించు కుని ఇక ముందు ఇలాంటివి జరగకుండా చూసే ఇదిలో గట్టి చర్యలు తీసుకోబోతున్నట్లు తెలుస్తుంది. ఇంత జరుగుతున్న కొత్తగా వాట్సఫ్ ల లో తమ కున్న వ్యక్తి గత కక్షల గతం తాలూకు లావాదేవీలలో వచ్చిన తేడాలతో ఆఖరికి కుటుంబాలను సైతం రోడ్డుకీడ్చే పనికి సిద్ధపడటం అది జర్నలిజం ముసుగులో చేయడం చూసిన వారు సిగ్గుతో తల దించుకునేల తయారయ్యారు. ఇవన్నీ కూడా కేవలం బైటికి వస్తున్నవి మాత్రమే...బైటి సమాజం కు తెలియని ఎన్నో అమానుష సంఘటనలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి.ఒకప్పుడు సమాజానికి నక్షలిజము ఎంత ప్రమాదం గా ఉన్నదో అంతకంటే నేడు జర్నలిజం లో ఉన్న యర్నలిజం కూడా తీవ్ర స్థాయిలో రెచ్చిపోతుందని చెప్పాల్సి వస్తుంది. అంతెందుకు గత సంవత్సరం ఆఖరి రోజున పోలీస్ కమిషనర్ వార్షిక ప్రెస్ మీట్ కు వచ్చి తీసుకెళ్లిన బ్యాగులెన్ని ఆ తరువాత రోజు వచ్చిన కథనాలెన్ని...ఈ రోజు పోలీస్ కమిషనరేట్ సమాచారం కోసం ఉన్న వాట్సప్ గ్రూప్ లో ఉన్న సభ్యులెవరు...వారు జర్నలిస్టులుగా ఏ ఏ ప్రింట్,ఎలక్ట్రానిక్ మీడియాలలో పని చేస్తున్నారో కాస్త అరా తీస్తే అట్లే అర్ధమవుతుంది. ఇంట్లో దొంగను ఈశ్వరుడు కూడా పెట్టుకోలేడన్న చందంగా నగర పరిధిలోనే ఇంతమంది మీడియా మాఫియా ముసుగులో అన్యాయం కు పాల్పడు తుంటే నవివారించేందుకు పోలీస్ ముందుకు రాకపోతే భవిష్యత్ అంధకారం కాక తప్పదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అందుకే అయ్యా సీపీ సారు నిద్ర పోతున్న నిఘా వ్యవస్థ లను మేల్కొనేల చేయండి నకిలీలపై మీ లాఠీ ఝుళిపించాలని ,ప్రత్యేక డ్రైవ్ చేపట్టి ప్రెస్ అని ఉండే వాహనాలు, ఐడి కార్డులను క్షుణ్ణంగా పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని, అక్రిడేసన్స్ ఉన్నంత మాత్రాన అసలైన జర్నలిస్టులనే భ్రమ వీడాలని పలువురు సీనియర్ జర్నలిస్టులు కోరుతున్నారు.

# పేదల కోసం సంపద సృష్టిస్తాం

మొదటిపేజీ తరువాయి

28 రకాల పింఛన్లు ఇస్తున్నాము. మన దేశంలో ఒక్క పెన్షన్ల కిందే ప్రతి నెలా 63 లక్షల మందికి ఏడాదికి రూ. 33,100 కోట్లు వ్యయం చేస్తున్నాం. ఇంత పెద్ద మొత్తంలో ఖర్చు చేసే రాష్ట్రం దేశంలో ఒక్క ఏపీనే. రూ. 200 పింఛను రూ. 2 వేలు చేసింది నేనే. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు రూ. 3,000 పింఛను రూ 4000 వేలు చేశాను. డయాలసిస్ రోగులకు రూ. 10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైన వారికి రూ. 15 వేలు పింఛను ఇస్తూ మానవత్వాన్ని నిరూపించుకున్నాం. ప్రతి నెలా ఒకటో తేదీన ఉద్యోగులకు జీతాలు ఇచ్చినట్టే పింఛన్లూ అందిస్తున్నాను. ప్రతి నెలా ఒకటిన ఉదయం 9 గంటలకే 80 శాతం, తొలిరోజే 98 శాతం మందికి పింఛన్లు పంపిణీ పూర్తి చేస్తున్న అధికార యంత్రాంగాన్ని అభినందిస్తున్నాను.పేదలకు ఆర్థిక భరోసాకొందరి ఆదాయం కంటే పింఛను ద్వారానే ఎక్కువ వస్తోంది.

ఉపాధి నిమిత్తం బయట ప్రాంతాలకు వెళ్లిన వారు పింఛను అందుకోలేకపోయే వారు. అలాంటి వారికి గత ప్రభుత్వంలో పింఛను ఇవ్వలేదు. కానీ మన ఎన్డీఏ ప్రభుత్వంలో మూడో నెలలోనైనా పింఛను తీసుకునే అవకాశం కల్పించాము. అలా రెండు నెలలు వరుసగా పింఛను తీసుకోని వారు మన రాష్ట్రంలో 93,324 మంది ఉన్నారు. వీరికి పింఛను ఆపేస్తే ప్రభుత్వానికి రూ. 74 కోట్లు మిగుల్తుంది. కానీ పేదలకు ఆర్థిక భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో ఆ సొమ్ము చెల్లిస్తున్నాము. అలాగే మూడు నెలలకూ పింఛను తీసుకోని వారు 16 వేలమంది ఉన్నారు. వారికీ రూ. 14 కోట్లు చెల్లిస్తున్నాం. భర్త చనిపోయిన భార్యకు వెంటనే పింఛను ఇచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. పింఛన్ల పంపిణీని టెక్నాలజీతో అనుసంధానం చేస్తున్నాం. పింఛను ఇంటికి తెస్తున్నారా లేదా, మర్యాదగా ఇస్తున్నారా లేదా అనే దానిపై నేను నిరంతరం మానిటరింగ్ చేస్తున్నాను. తెలంగాణ-రూ.2,016, తమిళనాడు-రూ. 1000, కేరళ-రూ.1600 , కర్ణాటక-రూ.600, యూపీ, ఒడిశాలో రూ. 500 చొప్పున పింఛన్లు ఇస్తున్నారు. సంక్షేమం ఇవ్వలేదనే వారికి ఇదే సమాధానం. ఈ నెలలోనే మెగా డీఎస్సీ నోటిఫికేషన్రాజధాని అమరావతి పనులకు శ్రీకారం చుట్టాం. నాలుగేళ్లలో అమరావతికి పూర్వ వైభవం తెస్తాం. ఏపీ జీవనాడి పోలవరం పనులు చురుగ్గా జరుగుతున్నాయి. 2027 నాటికి పోలవరం పూర్తి చేసి నదుల అనుసంధానానికి శ్రీకారం చుడతాం.

రాష్ట్రవ్యాప్తంగా 200కి పైగా అన్నక్యాంటీన్లు పెట్టి పేదలకు భోజనం పెడుతున్నాం. విశాఖ స్టీల్ ప్లాంట్ కు కేంద్ర ప్రభుత్వం రూ. 11 వేల కోట్లు మంజూరు చేసింది. విశాఖకు రైల్వే జోన్ వస్తోంది. గత ఐదేళ్లు రోడ్లు ఎలా ఉన్నాయో చూశారు. ఆ గుంతల రోడ్లలో ఆస్పత్రికి వెళ్తూ దారి మధ్యలోనే గర్భిణీ డెలివరీ అయిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పటికే రోడ్ల మరమ్మతులు చేపట్టాం. భవిష్యత్ లో రోడ్లన్నీ అద్దంలా మెరిసిపోతాయి. ఈ నెలలో మెగా డీఎస్సీకి నోటిఫికేషన్ ఇచ్చి జూన్ లోగా కొత్త టీచరు పోస్టులు భర్తీ చేస్తాం. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అందరికీ మే నెలలో తల్లికి వందనం ఇస్తాం. దీపం 2 పథకం కింద ఉచిత గ్యాస్ సిలండర్లు ఏడాదికి 3 ఇస్తున్నాం. కేంద్రం ఇచ్చే ఆరువేలతో కలిపి రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ. 20 వేలు వేస్తాం. రైతుల పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తాం. ఈనెలలోనే మత్స్యకారులకు రూ. 20 వేల ఆర్థిక సాయం అందిస్తాం. నేను తెచ్చిన డ్వాక్రా సంఘాలు నేడు ఒక వ్యవస్థగా మారినందుకు ఎంతో గర్వంగా ఉంది. అందరికీ మెరుగైన జీవన ప్రమాణాలు47 సంవత్సరాలుగా ప్రజలు నన్ను ఆశీర్వదిస్తున్నారు. సమైక్యాంధ్రలో 9 ఏళ్లు ముఖ్యమంత్రిగా, పదేళ్లు ప్రతిపక్షనేతగా, నవ్యాంధ్రలోఆరో సంవత్సరం ముఖ్యమంత్రిగా పనిచేసే అవకాశం లభించింది. ఇది నాకు ప్రజలిచ్చిన అరుదైన గౌరవం. ఏ నాయకుడికి ఈ అవకాశం దొరకలేదు. పేదరికం లేని సమాజమే నా ఆశయం. సంపద కొందరికే పరిమితం కాకూడదు. ప్రతి ఒక్కరికీ మెరుగైన జీవన ప్రమాణాలు అందినప్పుడు సమసమాజ స్థాపన సాధ్యమవుతుంది. ఈ లక్ష్య సాధనలో భాగంగానే పీ4 కార్యక్రమం రూపొందించాం. సమాజంలో ఉన్నతంగా ఉన్న 10 శాతం సంపన్న వర్గాలు సమాజంలో అట్టడుగున ఉన్న 20 శాతం మంది పేద కుటుంబాలను ఆదుకుని వారి అభ్యున్నతి కొరకు స్వచ్ఛందంగా ముందుకురావాలి. పేద కుటుంబాలను ఆదుకునే వారు మార్గదర్శిగా, ఆదుకోబడిన వారు బంగారు కుటుంబంగా పరిగణించబడతారు. ఎన్టీఆర్, అంబేద్కర్, అబ్దుల్ కలాం సహా ఎవరూ పుట్టుకతోనే గొప్పవారిగా పుట్టలేదు. వచ్చిన అవకాశాలను ఉపయోగించుకుని మహోన్నత వ్యక్తులుగా ఎదిగారు. రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికీ ఇల్లు, పింఛను, మంచి నీటి కుళాయి, కరెంటు, మరుగుదొడ్లు, డ్రైనేజ్, ఇంటర్నెట్ వంటి సౌకర్యాలు కల్పిస్తాం. మార్గదర్శులకు సీఎం అభినందనపేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు ముందుకొచ్చిన విక్రమ్ నారాయణరావు, వసంత శ్రీనివాసరావును సీఎం చంద్రబాబు అభినందించారు.

దాతలిద్దరూ చెరో 15 కుటుంబాలను దత్తత తీసుకుని వారి బాగోగులు చూసుకోనున్నారు. పర్చూరు నియోజకవర్గానికి సీఎం వరాలు పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావును మనస్ఫూర్తిగా అభినందిస్తున్నానని సీఎం చంద్రబాబు అన్నారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థన మేరకు షిప్ బిల్డింగ్, షిప్ రిపేరింగ్ ఇండస్ట్రీ ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహకరిస్తామని సీఎం చెప్పారు. అలాగే నాగార్జున సాగర్ కాలువ ఆధునీకరణ పనులు, నూతన ఎన్సీపీ కార్యాలయం, షాదీఖానాలు, దర్గాల ఆధునీకరణ పనులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు కమ్యూనిటీ భవనాల నిర్మాణం, బీసీ, ఓసీలకు శ్మశాన వాటికల నిర్మాణం, రూ. 9 కోట్ల 10 లక్షల వ్యయంతో జాతీయ రహదారి నుంచి వలపర్ల ఇండస్ట్రియల్ పార్క్ కు డబుల్ రోడ్డు, వలపర్ల గ్రామంలో వాటర్ స్టోరేజ్ ట్యాంక్, ఇంకొల్లు-మార్టూరు-పర్చూరులో ఆటోనగర్ ఏర్పాటుకు అనుమతులు, కొమ్మూరు కాలువ భూ సేకరణకు రూ. 5 కోట్లు మంజూరు, పర్చూరు-కారంచేడు-ఇంకొల్లు-చినగంజాంలో మూడు వ్యవసాయ మార్కెట్లు, ఇంకొల్లులో డ్రైనేజ్ సమస్య పరిష్కారం సహా నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి పేదలకు వైద్యానికి ఆర్థిక సాయం వంటి అన్ని పనులకు ప్రభుత్వం నుంచి వెంటనే నిధులు మంజూరు చేస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

పోలీస్ అయ్యి ప్రజల్ని రక్షించాలికొత్తగొల్లపాలెంలో మానసిక దివ్యాంగురాలైన వడ్లమూడి సుభాషిణి ఇంటికి పింఛను అందించేందుకు సీఎం వెళ్లారు. సుభాషిణి కుటుంబానికి ఇల్లు మంజూరు చేయడంతో పాటు ఆమె తల్లికి ఒంటరి మహిళ పెన్షన్ మంజూరు చేస్తామని సీఎం హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సుభాషిణి చెల్లెలు భరణిని ఏం చదువుకుంటున్నావ్, ఏం కావాలనుకుంటున్నావని సీఎం అడిగారు.

భరణి సమాధానం ఇస్తూ.. తనకు పోలీస్ అవ్వాలని ఉందని చెప్పింది. జనాల్ని బాగా కొట్టొచ్చు అని పోలీస్ అవుదామనుకుంటున్నావా అని నవ్వుతూ అన్నారు. పోలీస్ అయ్యి ప్రజల్ని కాపాడాలని సీఎం సూచించారు. చదివించుకునేందుకు ఇబ్బంది పడుతున్నామని కుటుంబ సభ్యులు తెలపగా ఆమెను కస్తూర్బా గాంధీ పాఠశాలలో చేర్పించాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇష్టపడి చదువుకోవాలిమరో లబ్ధిదారు బత్తుల జాలమ్మ గృహానికి వితంతు పెన్షన్ పంపిణీ చేశారు.

జాలమ్మ ఇల్లు శిథిలావస్థకు చేరడంతో చూసి చలించిపోయిన సీఎం వెంటనే గృహాన్ని మంజూరు చేయడంతో పాటు గ్యాస్ కనెక్షన్ కూడా ఇవ్వాలని ఆదేశించారు. కుటుంబం ఆర్థికంగా నిలదొక్కునేందుకు బీసీ కార్పొరేషన్ ద్వారా రుణం మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఏం చదువు కుంటున్నావని జాలమ్మ చిన్నకుమారుడుని ప్రశ్నించగా పదవ తరగతి మధ్యలో నిలిపేశానని చెప్పారు. చదువుకుంటావా అని సీఎం అడగ్గా...చదువు రాదు అని అతను తిరిగి సమాధానం ఇచ్చాడు.

ఎందుకు రాదు, మేమంతా వచ్చి చదువుకున్నామా, ఇష్టపడి చదువుకున్నాం అని అన్నారు. చదవు రాదని మనసులో పడితే రాదని, వస్తుందంటే వస్తుందని అన్నారు. ఎప్పుడూ గొర్రెలు మేపడమే కాదు, పై స్థాయికి రావాలని సీఎం చంద్రబాబు సూచించారు.

## మంగళగిరిలో 3 వేల మందికి ఇళ్లపట్టాలు.. హామీ నెరవేర్చనున్న లోకేశ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గెలిచిన మొదటి రోజు నుంచే మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే దశగా కార్యాచరణ మొదలుపెట్టారు. ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా మిగిలిపోయిన సమస్యల పరిష్కారం కోసం పట్టుదలతో పని చేస్తున్నారు. అలానే ఎన్నికల సమయంలో మంగళగిరి నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన హామీని మంత్రి నారా లోకేశ్ మరో రెండు రోజుల్లో నెరవేర్చబోతున్నారు. గెలిచిన వెంటనే పేదలకు నూతన వస్త్రాలు ఇచ్చి ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని గత ఎన్నికల సమయంలో మంత్రి లోకేశ్ హామీ ఇచ్చారు. ఆ హామీ మేరకు నియోజకవర్గంలో 3000 మంది పేదలకు ఈ నెలలో పట్టు వస్త్రాలతో పాటు ఇళ్ల స్థలాలు అందజేయనున్నారు.

3000 ఇళ్ల పట్టాల పంపిణికి రంగం సిద్ధం: తాము నివసిస్తున్న భూమిని, రెక్కల కష్టంతో నిర్మించుకున్న గూడుని క్రమబద్ధీకరించాలని మంగళగిరి నియోజకవర్గ ప్రజలు ఏళ్లుగా డిమాండ్ చేస్తూనే ఉన్నారు. ఎంతోమంది నాయకులు వారి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఎన్నికల్లో లబ్ధి పొందినా అమలుకు కనీస కృషి చేసింది లేదు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. మంగళగిరి ఎమ్మెల్యేగా లోకేశ్ పేదల పట్ల తనకు ఉన్న చిత్తశుద్ధిని కార్యాచరణలో పెట్టారు.

గత 10 నెలల్లో ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రజల వివరాల సేకరణకు వివిధ శాఖలతో సమన్వయంతో అధికారులే ఇళ్లకు వెళ్లి దరఖాస్తులు నింపడం వరకూ అన్నీ లోకేశ్ స్వయంగా పర్యవేక్షించారు. అత్యంత క్లిష్టమైన అటవీ భూములు, రైల్వే భూముల సమస్యను కూడా పట్టుదలగా తీసుకోని పరిష్కారం వైపు మంత్రి అడుగులు వేస్తున్నారు. మొదటి దశలో 3000 ఇళ్ల పట్టాల పంపిణికి రంగం సిద్ధం చేసారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న వారి భూమిని, వారు నిర్మించుకున్న ఇళ్లను క్రమబద్ధీకరిస్తూ శాశ్వత హక్కు కల్పిస్తూ పట్టాలు అందజేయనున్నారు. మొత్తంగా మంగళగిరి నియోజకవర్గ 3000 పైగా పట్టాల పంపిణికి ఏర్పాట్లు చేస్తున్నారు.

ఏప్రిల్ 3 నుంచి ఏప్రిల్ 12వరకు అందజేత:

ఏప్రిల్ 3న మొదటి పట్టాను ఉండవల్లి గ్రామంలో అందజేయనున్నారు. మంత్రి లోకేశ్ స్వయంగా లబ్ధిదారుల నివాసానికి వెళ్లి పట్టా అందజేసి 'మన ఇల్లు - మన లోకేశ్' కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.ఏప్రిల్ 4 తేదీ నుంచి మంగళగిరి డాన్ బాస్కో స్కూల్ వద్ద ఉన్న ఖాళీ స్థలంలో ఏర్పాటు చేస్తున్న వేదికపై లబ్ధిదారులకు లోకేశ్ పట్టాలు అందజేయనున్నారు.

ఏప్రిల్ 5న యర్రబాలెం, నీరుకొండ, కాజా గ్రామాలకు చెందిన లబ్దిదారులకు పట్టాలు అందజేస్తారు.ఏప్రిల్ 7న పెనుమాక, ఉండవల్లి, ఇప్పటం, కొలనుకొండ, పద్మశాలి బజార్ వాసులకు పట్టాలు అందజేయనున్నారు.ఏప్రిల్ 8న రత్నాల చెరువు, మహానాడు-2 కు చెందిన లబ్దిదారులకు పట్టాలు అందజేస్తారు.

ఏప్రిల్ 11న సీతానగరం, సలాం సెంటర్, డ్రైవర్స్ కాలనీకు చెందిన లబ్దిదారులకు పట్టాలు అందజేయనున్నారు

ఏప్రిల్ 12 న మహానాడు-1, ఉండవల్లి సెంటర్ ప్రాంతాలకు చెందిన లబ్ధిదారులకు లోకేశ్ పట్టాలు అందజేస్తారు.

## కాంగ్రెస్ పాలన చాలా వింతగా ఉంది

### బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలి వస్తారని వ్యాఖ్య
### ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు వెల్లడి

కాంగ్రెస్ పాలన విచిత్రంగా ఉందని మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కె. చంద్రశేఖర రావు అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లా పార్టీ నేతలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, బీఆర్ఎస్ రజతోత్సవ సభ కోసం ప్రజలు ఆతృతగా ఎదురు చూస్తున్నారని తెలిపారు. పార్టీ బహిరంగ సభకు ప్రజలు స్వచ్ఛందంగా తరలివస్తారని చెప్పారు.రేపు మధ్యాహ్నం ఒంటి గంటకు ఎల్కతుర్తిలో బహిరంగ సభకు భూమి పూజ చేయనున్నట్లు ఆయన తెలిపారు. సభకు వచ్చే జనానికి అనుగుణంగా విస్తృత ఏర్పాట్లు చేయాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మార్పు కోరుకున్న రైతుల కళ్లల్లో కన్నీళ్లు మిగిలాయని ఆయన అన్నారు. రైతులకు ఈ దుస్థితి వస్తుందని కలలో కూడా ఊహించలేదని అన్నారు. ప్రభుత్వ చర్యలతో రైతులు, వివిధ వర్గాల ప్రజలు మనోధైర్యం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఏటీఎం కార్డు సైజులో రేషన్ కార్డులు

మొదటిపేజీ తరువాయి

దీపం-2 రెండో విడత గ్యాస్ సిలిండర్ బుకింగ్ ప్రారంభమైందని తెలిపారు. కొత్తగా 2 లక్షల మంది గ్యాస్ కనెక్షన్లు తీసుకున్నారని గ్యాస్ కంపెనీలు చెప్పాయని వివరించారు. జూన్ నుంచి మధ్యాహ్న భోజన పథకానికి సన్న బియ్యం సరఫరా చేస్తామని తెలిపారు.

ఎండీయూల కొనుగోలు పెద్ద కుంభకోణమని, దీనిపై విచారణ జరుగుతోందని చెప్పారు. ఖరీఫ్ లో 35.93 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేశామని మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ధా న్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోపే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని చెప్పారు. వాట్సాప్ ద్వారా కూడా ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ నిర్వహించేలా వెసులు బాటు కల్పించామని అన్నారు.

మొత్తం 16 వేల మంది రైతులు వాట్సాప్ ద్వారా ధాన్యం అమ్మకం సదుపాయాన్ని వినియోగించుకున్నారని మంత్రి వెల్లడించారు. ఏపీ పోర్టుల ద్వారా తెలంగాణ లక్షన్నర టన్నుల బియ్యం ఎగుమతి చేసిందని మంత్రి నాదెండ్ల తెలిపారు. తెలంగాణ ఎగుమతులకు కేంద్రం అనుమతి మంజూరు చేసిందని తెలిపారు.



## కండక్టర్ పై సస్పెన్షన్ ఎత్తివేయాలంటూ పలాసలో ధర్నా


ప్రజాభూమీ పలాస:

పలాస ఆర్టీసీ డిపో పరిధిలో విధులు నిర్వహిస్తున్న కండక్టర్ సవరణ నీలకంఠంలో శ్రీకాకుళం డిపో టీవో సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేయడం అన్యాయమని ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సవర జగన్ నాయకులు డిమాండ్ చేశారు అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని కోరారు ఈ మేరకు పలాస ఆర్టిసి డిపో ముందు మంగళవారం ధర్నా చేశారు అనంతరం డిపో మేనేజర్కు వినతిపత్రం అందించా కోరారు.

## మత్య కారుల మృతితో ఆ గ్రామములో విషాదఛాయలు

### గల్లంతుపై మంత్రి అచ్చన్న ఆరా

ప్రజా భూమి పలాస:వజ్ర కొత్తూరు మండలం మంచినీళ్ల పేట వద్ద జరిగిన బోటు ప్రమాదంలో ఇద్దరు ముఖ్యకారులు దొంగ ధనరాజు వంక కృష్ణ గల్లంతైనట్లు గుర్తించారు మంగళవారం వేకువజామున నలుగురు ముఖ్యకారులు చేపల వేటకు వెళ్లగా బోటు బోల్తా పడింది చింతల వెంకటేష్ బొంగ కోటేశ్వరరావు ఈదుకుంటూ క్షేమంగా ఒడ్డుకు చేరుకోగా ధనరాజు వంక కృష్ణ గల్లంతయ్యారు వారికోసం గాలింపు కొనసాగుతుంది గల్లంతయిన ఇద్దరు ముత్యకారులు మృతి చెందారు వజ్రపు కొత్తూరు మండలం మంచినీళ్లు పేట గ్రామానికి చెందిన ధనరాజు 35 వంక కృష్ణారావు 40 సంవత్సరాలు మృతులకు భార్య పిల్లలు ఉన్నారు. మత్స్యకారులు మృతితో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి మత్స్యకారుల గల్లంతపై మంత్రి అచ్చం నాయుడు ఎమ్మెల్యే గౌతూ శిరీష మంగళవారం ఆరా తీశారు వేటకు వెళ్లి తిరిగి వస్తుండగా



మత్స్యకారులు బోటు తిరగబడటంతో ప్రమాదం జరిగిందని అధికారులు తెలిపారు బోటులో ఉన్న నలుగురు అందులో ఇద్దరు క్షేమంగా ఒడ్డుకు చేరగా మరో ఇద్దరు గాలిస్తున్నట్లు తెలిపారు.

అక్టోబర్,



ప్రజాభూమి



# పటిష్ట పర్యవేక్షణతో సజావుగా పెన్షన్ల పంపిణీ

**- పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య**



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఎన్టీఆర్ భరోసా ద్వారా సామాజిక భద్రత పెన్షన్ల పంపిణీలో భాగంగా మంగళవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య నందిగామ మండలం, ఐతవరం గ్రామంలో ప్రభుత్వ ఉద్యోగుల ద్వారా ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న ప్రక్రియను పరిశీలించారు. కేటగిరీల వారీగా లబ్ధిదారులకు పెన్షన్ మొత్తాన్ని అందిస్తున్న తీరును పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అధికారుల పర్యవేక్షణతో ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు పెన్షన్లు అందించడం జరుగుతోందన్నారు. స్వర్ణాంధ్ర ఏ 2047 లక్ష్యాలకు అనుగుణంగా పేదల జీవన ప్రమాణాలు పెంచేందుకు, పూర్తిస్థాయిలో పేదరిక నిర్మూలనకు జిల్లాస్థాయి ప్రణాళికల అమలుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలను ప్రజలు సద్వినియోగం చేసుకుంటూ ఉన్నతంగా ఎదగాలన్నారు.కార్యక్రమంలో నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, స్థానిక అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

# పేదలకు మెరుగైన వైద్యం అందించాలి - జిల్లా కలెక్టర్



ప్రజాభూమి ప్రతినిది,మచిలీపట్నం:
వైద్య చికిత్స నిమిత్తం ప్రైవేటు ఆసుపత్రులకు వచ్చే పేదల పట్ల సహృదయంతో వ్యవహరించి మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ వైద్యులను కోరారు.డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకంపై వచ్చిన ఫిర్యాదులపై మంగళవారం సాయంత్రం ఆయన కలెక్టరేట్లోని తన ఛాంబర్ లో జిల్లా క్రమశిక్షణా కమిటీ (డిస్ట్రిక్ట్ డిసిప్లినరీ కమిటీ) సంబంధిత వైద్య అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఉద్దేశించిన డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవ పథకం లక్ష్యం మేరకు ఎటువంటి అవినీతికి ఆస్కారం లేకుండా సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పేషంట్లకు బిల్లుల భారం లేకుండా పూర్తి నగదురహిత వైద్యం అందించేలా ఆసుపత్రి యాజమాన్యం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.అదేవిధంగా ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈహెచ్ఎస్) కింద ప్రభుత్వ ఉద్యోగులకు వైద్యం నిరాకరించకుండా పూర్తి వైద్య సేవలు అందించాలని, ప్రభుత్వం సైతం ఈహెచ్ఎస్ పెండింగ్ బిల్లులను చెల్లించిన వైనాన్ని ఆయన ఈ సందర్భంగా ఆసుపత్రుల యాజమాన్యానికి గుర్తు చేశారు.ఈ సమావేశంలో డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ శర్మిష్ఠ, డీసీహెచ్ఎస్ డాక్టర్ ఎం జయకుమార్, జిల్లా ఎన్టీఆర్ వైద్య సేవ సమన్వయ అధికారి డాక్టర్ ఎస్ బి సతీష్, కమిటీ నెంబరు డాక్టర్ కేశవ కృష్ణ, పలు ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులు పాల్గొన్నారు.

# బదిలీపై వెళ్తున్న ఏపీవో గంగాభవాని కు ఘన సన్మానం.



ప్రజాభూమి గండేపల్లి .
గండేపల్లి మండలంలో ఏపీవోగా విధులు నిర్వహిస్తున్న ఆర్ గంగాభవాని ను మంగళవారం ఘనంగా సన్మానించారు. గండేపల్లి మండలంలో గత 4 సంవత్సరాలుగా ఏపీవో గా విధులు నిర్వహిస్తూ గొల్లప్రోలు మండలానికి బదిలీ అవుతున్న కారణంగా నీలాద్రిరావు పేట గ్రామపంచాయతీ నందు పంచాయతీ కార్యదర్శి తరంగిణి ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఏపిఓ గంగాభవాని మాట్లాడుతూ గండేపల్లి మండలంలో ఏపీఓగా విధులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని ప్రజలు నాయకులు సహకారంతో మండలంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ములంపాకసురేష్, టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు కురుకూరి వీర వెంకట చౌదరి, ఎంపిటిసి దారబల్ల శివ గోవిందు,ఈసీ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# భర్త చనిపోయిన తర్వాత నెలలోనే భార్యకు పెన్షన్ ఇచ్చిన ఘనత కూటమి ప్రభుత్వానిదే.... మండల పార్టీ అధ్యక్షుడు చదరం చంటిబాబు



ప్రజా భూమి జగ్గంపేట
కిర్లంపూడి మండలంలోని జగపతినగరం గ్రామపంచాయతీ పరిధిలో మంగళ వారం పెన్షన్ల పంపిణీలో టిడిపి నాయకులు పాల్గొన్నారు. పెన్షన్ తీసుకుంటూ భర్త చనిపోతే భార్యకు తర్వాత నెలలో పెన్షన్ అందించడం ద్వారా ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించినట్లు అవుతుందని మండల తెదేపా అధ్యక్షుడు చదరం చంటిబాబు అన్నారు. గతంలో భర్త చనిపోతే మళ్ళీ పెన్షన్ కోసం భార్య దరఖాస్తు చేసుకొని దాని మంజూరుకు నానా పాట్లు పడేవారని ఇవేమీ లేకుండా భర్త చనిపోయిన తర్వాతే నెలలోనే భార్యకు పెన్షన్ అందించే విధంగా ఓటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవడం అభినందనీయమని చంటిబాబు వ్యాఖ్యానించారు. పంచాయతీ పరిధిలో 8 మందికి ఈ విధంగా పెన్షన్లను పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుడాల శ్రీలత రాంబాబు, వార్డ్ మెంబర్ ఆళ్ల శ్రీమన్నారాయణ, శ్రీను సచివాలయ అధికారులు మాధురి, వీరబాబు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షలు చివరి రోజు విద్యార్థులు కేరింతలు.



ప్రజాభూమి గండేపల్లి .
పదవ తరగతి పరీక్షలు చివరి రోజు కావడంతో విద్యార్థులు పరీక్షలు అవగానే కేరింతలు కొడుతూ ఎంతో క్లాస్ రూమ్ లో నుంచి బయటకు వచ్చి ఆనందం వ్యక్తం చేశారు. మండలంలోని గండేపల్లి, మల్లేపల్లి, తాళ్లూరు మూడు కేంద్రాలలో చివరి రోజు సోషల్ పరీక్షతో పది పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ముగిసినట్లు ఎంఈఓ కే హెచ్ నాయక్ తెలిపారు.మొత్తం 504 మంది విద్యార్థులు గాను 494 మంది విద్యార్థులు హాజరైనట్లు10 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు తెలిపారు.ఈ పరీక్షలు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్వహించిన పరీక్ష నిర్వహణ సిబ్బందికి సహకరించిన వైద్యశాఖ, పోలీసు శాఖ వారికి ధన్యవాదాలు తెలిపారు. మంగళవారంతో పరీక్షలు ముగియడంతో విద్యార్థిని విద్యార్థులు ఆనందోత్సాహాలతో మునిగితేలారు.తాము పరీక్షలు బాగా రాశామంటూ,మంచి మార్కులు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

# పేదల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యం- ఎన్టీఆర్ భరోసాతో పేదలకు ఆర్థిక స్వావలంబన

**- పేదల సేవే పరమావధిగా ఇంటివద్దే పెన్షన్ల పంపిణీ**
**- జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
పేదల సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని.. ఎన్టీఆర్ భరోసాతో నిరుపేదలకు ఆర్థిక స్వావలంబన కల్పిస్తోందని, పేదల సేవే పరమావధి అన్న స్ఫూర్తితో లబ్ధిదారులకు ఇంటివద్దే పెన్షన్ల పంపిణీ చేస్తున్నట్లు సీసీఎల్ఏ, జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి తెలిపారు. సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమం పరిశీలనలో భాగంగా మంగళవారం జిల్లా ప్రత్యేక అధికారి జి.జయలక్ష్మి విజయవాడ రూరల్, గొల్లపూడి రెండో సచివాలయం పరిధిలో పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. పెన్షన్ల పంపిణీ సిబ్బంది ఇంటింటికి వెళ్లి పెన్షన్లు అందిస్తున్న తీరును పరిశీలించారు. వివిధ



కేటగిరీల లబ్ధిదారులు పెదపూడి అనిల్ కుమార్, ఎం.గుణశేఖర్, ఏపూరి మురళి, కోపూరి సంధ్యారాణి, మందా బ్యూలాకు పెన్షన్ మొత్తాన్ని పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి జయలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో ఉదయం ఏడు గంటలకు పంపిణీని ప్రారంభించి, 2,28,813 పెన్షన్లకు దాదాపు రూ. 98.11 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందని.. క్షేత్రస్థాయిలో అధికారులు సమన్వయంతో పనిచేసి ఇళ్ల వద్ద పెన్షన్ల పంపిణీ సజావుగా సాగేలా చూస్తున్నట్లు తెలిపారు. మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, మునిసిపల్ కమిషనర్లు నిరంతరం ప్రక్రియను పర్యవేక్షిస్తున్నారని.. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు ఇంటివద్దే పెన్షన్ మొత్తాన్ని అందించేలా చూస్తున్నట్లు తెలిపారు. మొదటిరోజే పూర్తిస్థాయిలో పెన్షన్ల పంపిణీకి కృషిచేయాలని ఆదేశించారు.
కార్యక్రమంలో డీఆర్డీఏ పీడీ ఏఎన్వీ నాంచారరావు, డీఎల్డీవో నిర్మల, ఎమ్మార్వో సుగుణ, ఎంపీడీవో మురళీకృష్ణ, ఈవోపీఆర్డీ దుర్గాప్రసాద్, పంచాయతీ కార్యదర్శి ఎం.స్వరూపారాణి తదితరులు పాల్గొన్నారు.

# మూగజీవాలకు తాగునీటికి ఇబ్బంది లేకుండా చర్యలు

**- గ్రామాల్లో యుద్ధప్రాతిపదికన నీటి తొట్టెల ఏర్పాటు**
**- ఉపాధి హామీ పథకం అనుసంధానంతో నిర్మాణం**
**- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
వేసవి ఎండల దృష్ట్యా మూగజీవాలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని.. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా యుద్ధప్రాతిపదికన నీటి తొట్టెలు ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ప్రభుత్వ విప్, స్థానిక శాసనసభ్యులు తంగిరాల సౌమ్య తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు తంగిరాల సౌమ్య మంగళవారం నందిగామ మండలం, ఐతవరం గ్రామంలో నీటి తొట్టె నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఇప్పటికే జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో 48 నీటి తొట్టెలను ఏర్పాటు చేయడం జరిగిందని.. మంగళవారం మరో 143 ఆవాసాల్లో తొట్టెల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. వేసవి తాగునీటి కార్యాచరణలో భాగంగా గ్రామీణ, పట్టణ



ప్రాంతాల్లో ముఖ్యమైన పాయింట్ల వద్ద చలివేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని.. ఇదే విధంగా పశు సంపదకు తాగునీటికి ఇబ్బంది లేకుండా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సహకారంతో నీటి తొట్టెలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఒక నీటి తొట్టె నిర్మాణానికి రూ. 33 వేలు మంజూరవుతుందన్నారు. జిల్లాలోని 780 ఆవాసాల్లోనూ నీటి తొట్టెల ఏర్పాటుకు స్థలాలను గుర్తించి, తక్షణమే ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు. వేసవి నేపథ్యంలో త్వరితగతిన తొట్టెల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ స్పష్టం చేశారుకార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక అధికారి డా. ఎం.హనుమంతరావు, డ్వామా పీడీ ఎ.రాము, నందిగామ ఆర్డీవో కె.బాలకృష్ణ, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం కింద ప్రతి ఒక్కరికీ పని కల్పిస్తాం

**పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్**

ప్రజాభూమి ప్రతినిధి,గన్నవరం:
మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద వచ్చే మూడు నెలలకు కూలీలకు పని కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం పంచ ప్రాధాన్యాల పేరిట గ్రామాల్లో పనులు కల్పించనుందని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్ తెలిపారు.
మంగళవారం ఆయన గన్నవరం మండలం, గన్నవరం గ్రామంలో పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ఎం కృష్ణతేజ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం డైరెక్టర్ వీకే షణ్ముఖ్ కుమార్, జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ తదితరులతో కలిసి పర్యటించారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పొలంలో చెరువు తవ్వడం, ఉద్యాన పంటలకు పాదులు చేయడం వంటి పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2025-26వ సంవత్సరంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద కొత్త పనులకు శ్రీకారం చుట్టామన్నారు. వేసవిలో పశువుల దాహార్తిని తీర్చేందుకు



రాష్ట్రవ్యాప్తంగా 15 వేల తాగునీటి తొట్టెలను నిర్మించేందుకు ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఆ మేరకు ఏప్రిల్ 15 నాటికి నిర్మాణాలను పూర్తి చేస్తామని, తద్వారా వేసవికాలంలో పశువులకు తాగునీటి సమస్య లేకుండా చేస్తామన్నారు.
ఉపాధి హామీ పథకం అమలులో ఏప్రిల్, మే, జూన్ నెలలు ఎంతో కీలకమని, పనులేవి లేక పెద్ద మొత్తంలో కూలీలు ఖాళీగా ఉండే సమయమని గుర్తు చేస్తూ, ప్రతి గ్రామపంచాయతీలో అవసరమైన పనులను గుర్తించి ప్రతి ఒక్కరికీ పని దినాలు కల్పించడం జరుగుతుం దన్నారు.ఉపాధి హామీ పథకం కింద పనులేవీ లేవనే పరిస్థితి రాకూడదని, ఆ దిశగా అధికారులు తగిన చర్యలు తీసుకుని అర్హులైన ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించాలని సూచించారు. దీని ద్వారా వారికి వేతనం లభించడంతోపాటు రాష్ట్రంలోని ఆయా గ్రామాలకు సిసి రోడ్లు, ఉద్యానవన సంరక్షణ, నీటి గుంతల సంరక్షణ తదితర పనుల రూపంలో సంపద లభిస్తుందన్నారు. వీటన్నిటిని ప్రణాళిక బద్ధంగా ముందుకు తీసుకువెళ్తే ఉపాధి హామీ పథకం అమలులో రాష్ట్రం ముందంజలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.
ఉపాధి హామీ పథకం ప్రకారం ఒక జాబ్ కార్డులోని కుటుంబం సభ్యులందరికీ సంవత్సరానికి వంద పని దినాలు కల్పించడం జరిగిందని, అయితే అభ్యర్థన మేరకు ఎక్కువ పని దినాల కల్పనకు ప్రయత్నిం చేస్తామని హామీ ఇచ్చారు. ఇటీవల ప్రభుత్వం ప్రకటించిన 52 కరువు మండలాల ప్రాంతాలలో 150 రోజుల పని దినాలు కల్పించే దిశగా చర్యలు తీసుకున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో గుడివాడ డివిజన్ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, డ్వామా పీడీ ఎన్వీ శివ ప్రసాద్ యాదవ్, పశుసంవర్ధక శాఖ అధికారి చిన నరసింహులు, డిపిఓ జే అరుణ, ఎంపీడీవో టి స్వర్ణలత, తహసిల్దార్ కేవీ శివయ్య తదితరులు పాల్గొన్నారు.

# మన్యం వారి పాలెం వైసిపి నుండి పలువురు కార్యకర్తలు టిడిపిలో చేరిక

**టిడిపి కండువాలతో సాదరంగా ఆహ్వానించిన టిడిపి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన**

ప్రజా భూమి జగ్గంపేట
స్థానిక రావులమ్మ నగర్ లోని టిడిపి కార్యాలయంలో జగ్గంపేట మండలం మన్యం వారి పాలెం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గాది శ్రీనివాసరావు, రెడ్డి వెంకటేశ్వర్లు, మరోతి వీరబాబు, మరోతి నాని, చైతన్య పైడిరాజు, పోతుల చంటి, ఒరుగంటి తాతబ్బాయి, కోన వీర వెంకట సత్యనారాయణ, మరుమర్తి చిన్న వెంకన్న, దేవర శంకర్, కొటికలపూడి అప్పారావు, మాసినేడి వీరబాబు, ఉప్పుల రాజబాబు, దేవర వీరబాబు, అడ్డూరి వెంకటేష్ తదితర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలు కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ సమక్షంలో తెలుగుదేశం





పార్టీలో చేరారు. వీరందరికీ నవీన్ టిడిపి కండువాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వైసీపీ కార్యకర్తలు మాట్లాడుతూ కుటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత జగ్గంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో నియోజకవర్గం ప్రగతి పదంలో నడిపిస్తున్నారని వారి నాయకత్వంలో పనిచేయడానికి ఈరోజు టిడిపిలో జాయిన్ అవుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మార్చి భద్రం, దేవరపల్లి మూర్తి, రేఖ బుల్లి రాజు మాజీ సర్పంచ్ పోట్రూ కృష్ణ, గ్రామ టిడిపి అధ్యక్షులు పోట్రూ రాముడు, బొడ్డు బుజ్జి, పంచాయతీ వార్డు సభ్యులు మీసాల సత్తిబాబు, భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ డైరెక్టర్ దేవర లోవ ప్రసాద్, వార్డ్ మెంబర్ మరోతి సూర్యచంద్ర, తూరుపల్లి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# జగ్గంపేటలో సమ్మర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలు

**పోస్టర్ ఆవిష్కరణలో పాల్గొన్న పాలచర్ల నాగేంద్ర చౌదరి, సర్కిల్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్**



ప్రజా భూమి జగ్గంపేట
జగ్గంపేటలో ఛాంపియన్ సీజన్ 2 క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఆ వేదికపై మే నెలలో సమ్మర్ ప్రీమియర్ లీగ్ క్రికెట్(%ూూా%) పోటీలు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ ధర్మ పరిషత్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి, జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వై ఆర్ కె శ్రీనివాస్, జగ్గంపేట సబ్ ఇన్స్పెక్టర్ టి రఘునాథరావు చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మే నెలలో జగ్గంపేట నియోజకవర్గం ఉన్న క్రికెట్ క్రీడాకారులతో సమ్మర్ ప్రీమియర్ లీగ్ నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమ ప్రారంభోత్సవం లో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరవుతారని ఈ ప్రీమియర్ లీగ్ లో ఫైనల్ లో విజేత గా నిలిచిన జట్టుకు 25 వేల రూపాయలు ప్రైజ్ మనీ రెండవ స్థానంలో నిలిచిన జట్టుకు 15 వేల రూపాయలు ప్రైజ్ మనీ అందించడం జరుగుతుందని అన్నారు. ఆసక్తిగల క్రికెట్ క్రీడాకారులు ఏప్రిల్ 10వ తేదీ లోపు8331965038 ఈ ఫోన్ నెంబర్ కి ఫోన్ చేసి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సమ్మర్ ప్రీమియర్ లీగ్ కమిటీ సభ్యులు పెండ్యాల గౌతమ్, గద్దె కిషోర్, శ్రీమన్నారాయణ, రాజు, పిలా మణికంత, చిన్ని, అయ్యప్ప, కార్తీ, గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.



# ఏజెన్సీ ప్రాంతంలో పశువుల తొట్టెలకు శ్రీకారం

ప్రజాభూమి, జీలుగుమిల్లి



ఏజెన్సీ ప్రాంతంలో పశువులకు నీటి తొట్లు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం బర్రింకలపాడు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పశువుల త్రాగునీటి తోట్ల నిర్మాణం కార్యక్రమంకు ముఖ్య అతిథిగా పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు విచ్చేసి , కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ,ఏపీవో , మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము అడపా నాగరాజు , మెట్ట బుచ్చిరాజు మరియు వెటర్నరీ డాక్టర్లు మరియు సిబ్బంది, ఎంఎన్ఆర్ ఈజీఎస్ టి ఏ లు, సిబ్బంది, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 21 మందికి సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులు అందజేత

ప్రజా భూమి, జీలుగుమిల్లి



వివిధ వ్యాధులతో బాధపడుతూ చికిత్స పొందుతున్న వారికి ఆదరాగా రాష్ట్ర ప్రభుత్వం ద్వారా 21 మందికి లబ్ధిదారులకు 20 యొక్క లక్ష రూపాయలు చెక్కులు అందజేసినట్లు పోలవరం శాసనసభ్యులు బాలరాజు చెప్పారు. ఏలూరు జిల్లా పోలవరం నారా చంద్రబాబు నాయుడు దయతో , పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు కి కృషితో సీఎంర్ఫ్ చెక్కులు 21 మంది లబ్ధిదారులకు విడుదల చేయడం జరిగింది. నేడు 21 మంది లబ్ధిదారులకు సత్వరమే పంపిణీ కార్యక్రమం, సుమారు 20,57,566/-రూపాయల చెక్కులను మ్మెల్యే చిర్రి బాలరాజు , లబ్ధిదారుల సంబంధిత జనసేన పార్టీ 7 మండల ప్రెసిడెంట్స్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మన పోలవరం నియోజకవర్గం పై సీఎం నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చూపిస్తున్నటువంటి చొరవకి నియోజకవర్గము తరపున నా ప్రత్యేకమైన హృదయపూరక ధన్యవాదాలు తెలిపినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పోలవరం నియోజవర్గంలోని జనసేన కార్యకర్తలు, అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఎన్ఆర్ఈజీఎస్ లో నీళ్ల తొట్టి నిర్మాణానికి శంకుస్థాపన

## పల్లె పండుగలో భాగంగా పశువుల దాహర్తి కి ఏర్పాట్లు





ప్రజాభూమి, వి.ఆర్.పురం.

మండల కేంద్రంలోని రాజుపేట పంచాయతీలో రాజుపేట కాలనీ గ్రామంలో పెద్ద చెరువు దగ్గర పల్లె పండుగలో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంగళవారం ఎంపీటీసీ వి భాగ్యలక్ష్మి, ఉప సర్పంచ్ ముంజపు రాము చేతుల మీదుగా కొబ్బరికాయ కొట్టి నీటి తొట్టె నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె పండుగలో భాగంగా ముఖ్య ఉద్దేశం వేసవికాలం లో పశువుల యొక్క దాహం తీర్చడానికి ప్రభుత్వం వారు ఈ పథకం ద్వారా నీటితోట్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలియజేశారు. అనంతరం టెక్నికల్ అసిస్టెంట్ సుగ్గిరెడ్డి మాట్లాడుతూ ఉపాధి హామీ పనికి వచ్చేవారు ( ఎంఎంఎస్ పద్ధతి ) మొబైల్ మానిటరింగ్ సిస్టం పద్ధతిని పాటించాలని, పనిలోకి వచ్చిన వెంటనే మొబైల్ ద్వారా ఫోటో తీసి పంపించాలని, నాలుగు గంటలు పని నడిచిన తర్వాత మొబైల్ మోనిటరింగ్ సిస్టం ఉపయోగించి వెళ్లాలని తెలియజేశారు. పనిచేసే వేతనదారులకు ఫారం పాండ్ భూమి నాణ్యతను బట్టి ఒక క్యూబిక్ మీటర్ కు 300 రూపాయలు, పూడిక తీయడానికి ఒక క్యూబిక్ మీటర్ కు 280 రూపాయలు ప్రభుత్వం వారు మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా డబ్బులు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ బొర్రా సాయిబాబు, మెట్టు యన్ దుర్గారావు, ముత్యాల ఐపతి రావు, జనసేన మండల అధ్యక్షులు ములకల సాయికృష్ణ, జనసేన నాయకులు ములకాల కిషోర్ కుమార్, ఉపాధి హామీ వేతనదారులు, తదితరులు పాల్గొన్నారు.

# రెండు ద్విచక్ర వాహనాలు డి ఒకరికి తీవ్రగాయాలు

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



రెండు ద్విచక్ర వాహనాలు డి కొనడంతో ఒకరికి తీవ్రగాయాలు అయిన సంఘటన మంగళవారం మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు కథనం ప్రకారం శ్రీరామగిరి గ్రామానికి చెందిన నానారపు సత్యనారాయణ అనే టీడీపీ నాయకుడు, తహసిల్దార్ కార్యాలయం వద్ద ఐటీడీఏ పీఓ అపూర్వ భారత్ సమావేశానికి వచ్చిన ఆయన, తిరిగి అధికారులు శ్రీరామగిరి వెళుతుంటే సత్యనారాయణ కూడా వారిని ఫాలువుతూ వెళుతుండగా శ్రీరామగిరి జంక్షన్ దాటిన తరువాత ముద్దుల గూడెం గ్రామానికి సమీపం వరకు చేరుకొనే సరికి ఎదురుగా మరో ద్విచక్ర వాహనం వచ్చి సత్యనారాయణ బండిని ఢీకొంది. ప్రమాదం జరిగిన సంఘటనను చూసిన ఐటీడీఏ పీవో తన వాహనంలో బాధితుడిని ఎక్కించి హుటాహుటిన రేఖపల్లి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. రేఖపల్లి వైద్యశాలలో డాక్టర్ అనీల్ కుమార్ రోగిని పరీక్షించి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం నిమిత్తం భద్రాచలం తరలించారు. ఈమేరకు బాధితుడి పరిస్తితి పై వైద్యుడిని వివరణ కోరగా రోగికి కుడికాలు మోకాలు పైన, మోకాలు క్రింద ఎముకలు విరిగి నట్లు తెలుస్తుందని అందుకే మెరుగైన వైద్యం నిమిత్తం అంబులెన్స్ లో భద్రాచలం తరలించామని తెలిపారు.

# 15 రోజుల్లో వితంతు ఫేంక్షన్ అందించిన కూటమి ప్రభుత్వం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



బడుగు బలహీన వర్గాల ప్రజల అద్యున్నతికి కూటమి ప్రభుత్వం నిత్యం పాటు పడుతుందని, 15రోజుల్లో వితంతు ఫేంక్షన్ అందించిందని టీడీపీ మండల అధ్యకులు ఆచంట శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని వడ్డీగూడెం పంచాయతీ బీసీ కాలనీలో ఇటీవల మరణించిన కోట్ల శిరిడి భార్య అయిన కోట్ల దుర్గాభవానికి 15 రోజుల్లోనే ఫేంక్షన్ ఇచ్చినటువంటి ఘనత ఈ కూటమి ప్రభుత్వాన్ని దేనిని, ఒకటవ తారీఖున ప్రతి పేదవాడి గడపను తాకిన చంద్రన్న ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందం నింపినది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ఏవీవీ రమణ, మండల అధ్యక్షులు ఆచంట శ్రీను , బొర్రా నరసింహారావు, రాష్ట్ర తెలుగు యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ బొర్రా నరేష్ కుమార్, ఐటీడీపీ కన్వీనర్ ఎం సిద్ధార్థ, చంద్రశేఖర్, హై స్కూల్ చైర్మన్ ముత్యాల శంకర్ రావు, రేవు పాండురాజు, బొర్రా అది తదితరులు పాల్గొన్నారు.

# పక్షవాతబాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసిన ఎమ్మెల్యే చెర్రీ బాలరాజు

ప్రజాభూమి, వేలేరుపాడు



వేలేరుపాడు మండలంలో కోయ మధారం గ్రామానికి చెందిన జనసేన పార్టీ సానుభూతి పరుడు కొర్స మంగారాజు గత కొద్ది రోజుల క్రితం పక్షవాతం "పారలసిస్"తో బాధ పడుతూ హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేయించుకోవడం జరిగింది. అతనికి సీఎం రిలీఫ్ ఫండ్ క్రింద(50.737 రూపాయలు) పోలవరం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే" చిర్రి బాలరాజు" చేతుల మీదుగా ఆయన కుటుంబ సభ్యులకు మంగళవారం చెక్కును అందజేశారు. ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లా డుతూ, కుటుంబంలో ఒకరూ అనారోగ్యం పాలైతే కుటుంబం మొత్తం ఇబ్బందులు పడుతుందనీ. వారికి కొంత ఆర్థిక సహాయం క్రింద కూటమి ప్రభుత్వం అందించడం జరుగుతుంద న్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు చంద్రబాబు నాయుడు దయతో 21 మంది లబ్ధిదారులకు 20,57,577 రూపాయలు సిఎంఆర్ఎఫ్ చెక్కులు అందించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి,చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు లబ్ధిదారుల తరు పున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాన్నారు. ఈ కార్యక్ర మంలో వేలేరుపాడు జనసేన మండల అధ్య క్షులు గణే శుల ఆదినారాయణ,ప్రధాన కార్యదర్శి పోట్ల మోహన్ దొర, జనసేన సోషల్ మీడియా ఇన్చార్జి క్రాంతి కుమార్, మంగరాజు కుటుంబ సభ్యులు కొర్సా బాబు,సున్నం రవి పాల్గొన్నారు.

# అలివేరులో ఘనంగా ఆదివాసీల మామిడికాయ పండుగ

ప్రజాభూమి,బుట్టాయగూడెం



మండలంలోని అలివేరులో ఆదివాసీ కొండరెడ్లు అనాదిగా వస్తున్న ఆనవాయితీగా జరుపుకునే మామిడికాయ పండుగ ఘనంగా జరుపుకున్నారు. అలివేరులో మంగళవారం మామిడికాయ పండుగ ఊరి పినపెద్ద కరకాల సోమరాజు రెడ్డి, చర్ల బుల్లమ్మల ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ పండుగ అనేది చిన్న,పెద్ద, ఆడ,మగ అనేది తేడాలేకుండా డోలు, గిల్లకాయలతో గిరిజన సంప్రదాయ నృత్యాలు చేస్తారు . ఈ పండుగ సందర్భంగా అడవుల్లో స్వచ్ఛంగా దొరికే జీలుగు కల్లు,తాటి కల్లు సేవించి, నృత్యాలలో పాల్గొంటారు. మామిడికాయ పండుగ సందర్భంగా చుట్టుపక్కల గ్రామాల తోటి ఆదివాసి కొండ రెడ్డి గిరి జనులను కూడా ఆహ్వానిస్తారు. ఇలా ఆహ్వా నించగా వచ్చిన వారందరికి తాగడానికి కల్లు, మాంసంతో విందు భోజనాలు పెడతారు. తృప్తిగా తాగి, తిన్న తర్వాత డోలు నృత్యాలలో అందరూ పాల్గొని, సాంప్రదాయ నృత్యాలు చేస్తారు. ఈ పండుగ జరుపు కోకుండా మామిడికాయ అనేది చెట్టు నుండి కోయరు, తినరు,ముట్టుకోరు. ఆదివాసీ కొండరెడ్లు దారి పండుగ, చింతల పండుగ,చిక్కుడు పండుగ ,పప్పు పండుగల కంటే పెద్ద పండుగగా మామిడికాయ పండు గను ఘనంగా జరుపుకుంటారు. ఉగాది సందర్భంగా ఆదివాసీ కొమ్ము,డోలు నృత్యాలను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గుర్తించి వి.ఆర్ పురం మండలం, రామ వరం గ్రామస్తులు ఉయిక రామకృష్ణకు ఉగాది పుర స్కారం అందించారు. ఈ విషయంపై అలివేరు గ్రామ ఆదివాసీ కొండరెడ్లు హర్షం వ్యక్తం చేశారు. ఆదివాసీలకు డోలు,గిల్లకాయ,కొమ్ము నృత్యాలు చేస్తున్న వారందరికి డప్పు నృత్యాలు చేసే వారిలాగే పించన్లు అందించాలని ఈ సందర్భంగా ఆదివాసీలు కోరుకుంటున్నారు. అంతేకాకుండా ఆదివాసీ పండుగలను క్యాలండర్లలో చేర్చాలని, స్థానికంగా ప్రభుత్వ సెలవులు ఇవ్వాలని, ఐ.టి.డి.ఏల పరిధి నుంచి నిధులు కేటాయించి, ఆనవాయితీగా వస్తున్న సాంస్కృతి, సాంప్రదాయాలను కాపాడు కోవడం కోసం నిధులు అందజేయాలని ఈ పండుగ సందర్భంగా ఆదివాసీలు కోరారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు,చుట్టుపక్కల గ్రామాల వారు పాల్గొన్నారు.

# ముగ్గురు వైద్య సిబ్బందికి మెమోలు జారీ

ప్రజాభూమి,బుట్టాయగూడెం.



విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ముగ్గురు వైద్య సిబ్బందికి వైద్య ఆరోగ్యశాఖ అధికారులు మెమోలు జారీ చేశారు. మండలంలోని దొర మామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బందికి మంగళవారం మెమోలు జారీ చేసినట్లు కోట రామచంద్రపురం,డిప్యూటీ డి ఎమ్ అండ్ హెచ్ ఓ డాక్టర్ సురేష్ తెలిపారు. ఆయన తెలిపిన సమాచారం ప్రకారం ప్రసవ సమయంలో ఆసుపత్రికి వచ్చిన ఒక మహిళకు అవసరమైన వైద్యం అందించడంలో విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ నందిని, మెటర్నల్ అసిస్టెంట్ సరస్వతి, సచివాలయం ఏఎన్ఎం గంగారత్నం లకు మెమోలు జారీ చేసినట్లు తెలిపారు. ఈనెల 31వ తేదీ ఒక బాలింతను సోమవారం రాత్రి దొరమామిడి నుండి బుట్టాయిగూడెం సామాజిక ఆసుపత్రికి ఉన్నత వైద్యం కోసం సిఫారసు చేయబడిన సమాచారం తెలుసుకున్న డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ సురేష్ వెంటనే బుట్టాయిగూడెం ఆసుపత్రికి చేరుకుని, పరిస్థితిని సమీక్షించి, తల్లి, బిడ్డకు మెరుగైన వైద్యం అందించేందుకు కృషి చేశారు. ఈ క్రమంలోనే విధులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందికి మెమోలు జారీ చేయడం జరిగిందని డాక్టర్ సురేష్ తెలిపారు.

# భక్తులకు అసౌకర్యం కలగకుండా శ్రీరామ నవమి ఏర్పాట్లు చేయాలి

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



రెండవ భద్రాద్రిగా పేరుగాంచిన మండలంలోని శ్రీరామగిరి గ్రామం వద్ద జరుగుతున్న శ్రీరాముని ఉత్సవాలకు భక్తులకు సౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని చింతూరు ఐటీడీఏ పీవో అపూర్వభారత్ అన్నారు. స్థానిక రేకపల్లి తాసిల్దార్ కార్యాలయం వద్ద ఆరోవ తారీకున జరగనున్న సీతారాముల కల్యాణం కు చేయవలసిన ఏర్పాట్ల పై మంగళవారం పీవో అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఎండలు బాగా మండుతున్న ఈ తరుణంలో ఎక్కడికక్కడ మంచినీళ్లను ఏర్పాటు చేయాలని, అలాగే వైద్య సిబ్బంది కూడా అందుబాటులో ఉండాలని అదేవిధంగా అగ్నిమాపక సిబ్బంది కూడా అందుబాటులో ఉండాలని, ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా పోలీసు సిబ్బంది పూర్తి బందోబస్తు నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం పిఓ శ్రీరామగిరి గ్రామాన్ని సందర్శించి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లను ఆయన పరిశీలించారు ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు ఆలయ కమిటీ నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారానికి 'మీ కోసం ..మా సలహా' -విశ్రాంత డిఆర్వో మారిశెట్టి జితేంద్ర

**- స్వచ్ఛంద 'ఆన్ లైన్ సేవా కేంద్రం '**
**-సద్వినియోగం చేసుకోవాలని వెబ్ సైట్ ప్రారంభిస్తూ ఉండవల్లి సూచన**
**భూ సమస్య ఏమిటో 8019569393 నెంబర్ కి వాట్సాప్ చేస్తే చాలు**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

భూ సమస్యల పరిష్కారానికి సక్రమ విధానాలపై ప్రజలకు ఆవాహన కల్పించడానికి 'మీ కోసం .. మా సలహా' పేరిట విశ్రాంత రెవిన్యూ ఉన్నతాధికారి మారిశెట్టి జితేంద్ర స్వచ్ఛందంగా ఏర్పాటుచేసిన ఆన్ లైన్ సేవా కేంద్రం వెబ్ సైట్ ను మంగళ వారం మధ్యాహ్నం పార్లమెంట్ మాజీ సభ్యులు ఉండవల్లి అరుణకుమార్ ప్రారంభించారు. స్థానిక ప్రకాశం నగర్ ధర్మంచర కమ్యూనిటీహాలుపైన బుక్ బ్యాంకులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జితేంద్ర మాట్లాడుతూ రెవెన్యూ విభాగంలో చిన్న చిన్న సమస్యలు సైతం పరిష్కారానికి నోచుకోకుండా ఏళ్లతరబడి జాప్యం అవుతున్నాయని, ముఖ్యంగా భూ సమస్యలు ఉన్నతాధికారుల స్థాయిలో కూడా పరిష్కారం కావడం లేదని అన్నారు. మంత్రులకు సైతం అవగాహన లేకపోవడం వలన భూ సమస్యలు పెండింగ్ లో పడిపోతున్నాయని, దీనివలన రైతులు, ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆయన సోదాహరణంగా పలు ప్రస్తావించారు. ఈ మధ్య కాలంలో కొన్ని సమస్యలు పరిష్కారం చేయించగలిగామని ఆయన చెబుతూ అప్పుడే ఒక వెబ్ సైట్ పెట్టి స్వచ్ఛందంగా సేవలందించాలన్న సంకల్పం కల్గిందన్నారు. ఒకే సర్వే నెంబర్ తో స్థలాలు ఉండడం, ఒక అంకె తప్పు పడడం, వ్యవసాయ భూమి లే అవుట్ గా రికార్డుల్లో నమోదై పోవడం, వివిధ ప్రాంతాల్లో ఉన్న ఆస్తులు ఒకేచోట రిజిస్టర్ అయిపోవడం ఇలా ఎన్నో సమస్యలు ఉన్నాయని ఆయన వివరించారు. పరిష్కారం కాకుండా ఉండిపోయిన ఎలాంటి భూ సమస్య అయినా సరే 8019569393 నెంబర్ కి వాట్సాప్ చేస్తే రంగంలోకి దిగి దాని పరిష్కారానికి తగిన సూచనలు చేసి నడిపిస్తామని జితేంద్ర చెప్పారు. నాగలి పట్టిన రైతు గుర్తుతో కార్టూనిస్టు శేఖర్ లోగో వేశారని ఆయన చెప్పారు. ఉండవల్లి అరుణ కుమార్ మాట్లా డుతూ నీతి నిజాయితీతో ప్రభుత్వ ఉద్యోగం చేసి, పదవీ విరమణ చేసాక కూడా ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలు ముఖ్యంగా భూ సమస్యలకు తనవంతు పరిష్కారం చూపించడానికి మారిశెట్టి జితేంద్ర ఆన్ లైన్ సేవా కేంద్రం పెట్టడం అభినందనీయమని ప్రశంసించారు. భూములు ,ఆస్తులు ఉన్న ప్రతి ఇంట్లో ఏదో ఒక భూ సమస్య ఉంటుందని, ఏళ్లతరబడి పెండింగ్ లో ఉన్న సమస్యలను ప్రస్తావించి, పరిష్కరించుకోడానికి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆయన సూచించారు. ప్రతిఫలం ఆశించకుండ స్వచ్ఛందంగా ఇలాంటి కార్యక్రమాన్ని చేపట్టడం నిజంగా గొప్ప విషయమన్నారు. అయితే పోలవరం నిర్వాసితుల సమస్య ఎన్నాళ్ళ నుంచో నానుతూనే ఉందని, గిరిజన ప్రజలకు న్యాయం చేకూరేలా తొలి సమస్యగా తానూ ప్రస్తావిస్తున్నానని ఉండవల్లి పేర్కొంటూ దీనికి పరిష్కారం చూపించాలని కోరారు. ఆయా శాఖల్లో పనిచేసి పదవీ విరమణ చేసిన విశ్రాంత ఉద్యోగులు కూడా తమ తమ స్థాయిల్లో ఇలాంటి సేవ చేస్తే ప్రజలకు ఎంతో మేలు చేకూరుతుందని ఆయన అభిప్రాయ పడ్డారు. అశోక్ కుమార్ జైన్, కార్టూనిస్టు శేఖర్, విశ్రాంత ఉద్యోగి ధర్మారెడ్డి, ఉమామహేశ్వర రావు, సిపి రెడ్డి, గుబ్బల రాంబాబు, బండారు మధు, వి ఎస్ ఎస్ కృష్ణకుమార్, పసుపులేటి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# వేసవి ప్రారంభంలోనే పూడికలు తీయించి తరలించాలి

## కాకినాడ కార్పోరేషన్ అధికారులకు పౌర వినతి

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

వేసవి అనంతరం వచ్చే వర్షాలకు నగరం ముంపు బారిన పడకుండా ఉండేందుకు వీలుగా వేసవి ఎండల్లో కాలువల పూడికలు తీయించే ప్రణాళిక చేపట్టాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. ప్రతి ఏటా వర్షాలకు ముందు పూడికలు తీయించడం వలన ప్రయోజనం వుండడం లేదని చిన్న వర్షానికే ముంపుకు గురవుతున్న దుస్థితి వుంటున్నదని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్లపూడి రమణ రాజు పేర్కొన్నారు. నగర వ్యాప్తంగా 50 డివిజన్లలోని మురుగు కాలువల్లో వీధి చివరి కల్వర్టుల్లో పూడికలు పెద్దఎత్తున పేరుకు పోయి ఉన్నాయన్నారు. రేచర్ల పేట రైల్వే డ్రైన్ నిర్వహణ పూర్తిగా కుంటుపడిందన్నారు. చీడీలపోర కాలువ మార్గాల్లో పెద్ద ఎత్తున వ్యర్థాలు పేరుకు పోయి ఉన్నాయన్నారు. ప్రతి వీధిలోనూ స్థానికుల సంతకాలతో పూడికలు తీయించి తరలించే ప్రక్రియను జవాబుదారీ తనంగా చేపట్టాలని కోరారు. మెయిన్ రోడ్ సినిమా రోడ్ జవహర్ వీధి దేవాలయం వీధి లకు చెందిన టుటౌన్ సెంటర్ కృష్ణమూర్తివీధి రామయ్య వీధి రామసోమ యాజులు వీధి సూపర్ బజార్ కవర్ డ్రైన్ గోల్డ్ మార్కెట్ జంక్షన్ ఆర్ అండ్ బి కల్వర్టు లలో మేట వేసిన పూడికలు తొలగించాలన్నారు. పెద్ద మార్కెట్ నుండి వన్ టౌన్ ఉప్పుటేరు కు చేరే కాలువ మార్గాన్ని టి టిడి సెంటర్ నుండి జిల్లా పరిషత్ సెంటర్ మేజర్ డ్రైన్ దుమ్ముల పేట అవుట్ లెట్ కాలువ జగన్నాధపురం నుండి పీతల ట్యాంక్ ఏరియా తూరంగి మీదుగా వున్న అవుట్ లెట్ మేజర్ డ్రైన్ మార్గం నాగరాజు పేట దాల్ మిల్ ఏరియా నుండి అన్నమ్మఘాటీ మీదుగా నరసింహం రోడ్ సెంటర్ డ్రైన్ మల్లయ్య అగ్రహారం ఎల్విన్ పేట నుండి కలిసే ఉప్పుటేరు కాలువలు కలిసే మార్గాలు వేంకటేశ్వర కాలనీ పాత బస్టాండ్ మీదుగా ధనమ్మ తల్లి కాలనీ మీదుగా వున్న వార్ఫ్ రోడ్ అనుసంధా న కాలువలు ప్రవహించే ఏర్పాట్లు చూడాలన్నా రు. కొత్త పేట మార్కెట్ ఓవర్ బ్రిడ్జి దిగువన మురుగు నీరు నిలిచి పోకుండా అవుట్ లెట్ నిర్మాణం చేయించాల న్నారు. పూడికల తొలగింపు ముంపు నివారణ పట్ల యాక్షన్ ప్లాన్ వేసవి ఎండల్లో చేపట్టకుంటే మధ్యంత రంగా కురిసే వర్షాల్లో నూ నగరం ముంపుకు గురయ్యే దుస్థితి తప్పదన్నారు. కాలువల్లో పూడికలు ఎక్కువైన కారణంగా దోమల ఉత్పత్తి పెరిగిన విషయాన్ని కార్పోరేషన్ గుర్తించాలన్నారు. క్రిమి సంహారక మందులు కాలువల్లో స్ప్రేచేయించే పనులు వహించాలని పౌర సంఘం కోరింది.

# యర్రవరంలో పెన్షన్ పంపిణీ లో పాల్గొన్న టిడిపి శ్రేణులు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామంలో ఉదయం నుండి పెన్షన్ల కంపెనీ సచివాలయ విభాగాల అధికారుల చేతుల మీదుగా పంపిణీ చేపట్టారు. దీనిలో భాగంగా నూతనంగా మారిన వితంతు పెన్షన్ లను టిడిపి నాయకులు బసా ప్రసాద్, మైరాల కనకారావు సమక్షంలో లబ్ధి దారులకు అందజేసారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భర్త మరణానంతరము వారి వృద్ధాప్య పెన్షన్ ను తమ భాగస్వామి భార్యలకు వితంతు పెన్షన్ రూపంలో మజురు చేయబడినవని తెలిపారు. వాటిని యర్రవరం గ్రామాల్లో 5గురు మహిళలకుఈ నెల నుడి నూతనముగా పంపిణి చెయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి వర్మ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు

# తిరుమలిలో పశువుల నీటి తొట్టెను ప్రారంభించిన ఎంపీపీ గొల్లపల్లి

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలం లో తిరుమలీ గ్రామము లో మంగళవారం ( ఎన్.ఆర్.ఇ.జి.ఎస్ ) ఉపాధి హామీ పథకం పనులు 2025-26 సం. జూన్ నెలవరకు యాక్షన్ ప్లాన్ లో భాగంగా మండల అధ్యక్షులు గొల్లపల్లి నరసింహ మూర్తి (బుజ్జి ) అధ్యక్షాతన పశువుల నీటి తొట్టెల నిర్మాణం కార్యక్రమానికి భూమి పూజ చేశారు, అదేవిధంగా కొత్త సంవత్సరం సందర్భంగా ఉపాధి హామీ చెరువు పనులు ప్రారంభించటం జరిగింది. మరియు నూతనంగా మంజూరి కాబడిన వితంతు పింఛనులు పంపిణీ చేయియడమైనది. ఈ కార్యక్రమనికి ఎంపీడీవో సత్యనారాయణ ఎంపీటీసీ సర్పంచు డిటిపి మండల అధ్యక్షులు, కో ఆప్షన్ మెంబర్ , కూటమి నాయకులు,ఏ పి ఓ సెక్రటరీ మరియు ఇతరులు పాల్గొన్నారు.

# రౌతులపూడి లో ముద్రగడ గిరిబాబు పర్యటన

ప్రజాభూమి రౌతులపూడి



రౌతులపూడి లో వైసీపీ కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పర్యటించారు.తుని నియోజక వర్గ వైసిపి నాయకులు యనమల కృష్ణుడు కు,ముద్రగడ గిరిబాబు కు వైసీపీ నాయకులు కార్యకర్తలు,అభిమానులు ఘన స్వాగతం పలికారు.నూతనంగా నియమితులైన నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు శరణం శ్రీను, ఎస్టీ సెల్ అధ్యక్షులు చెన్నాడ సత్తిబాబు తుని నియోజకవర్గ వైసిపి నాయకులు కృష్ణుడు కు, వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబుకు కృతజ్ఞతలు తెలియజేసారు.నూతనంగా నియమితులైన నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు శరణం శ్రీను, ఎస్టీ సెల్ అధ్యక్షులు చెన్నాడ సత్తిబాబులను యనమల కృష్ణుడు, ముద్రగడ గిరిబాబు అభినందించారు. నియోజకవర్గంలోని క్షేత్రస్థాయి నుండి పార్టీని బలోపేతం చేసే విధంగా వైసీపీ నాయకులు కార్యకర్తలు పని చేయాలని పిలుపునిచ్చారు.

# యూపీఐఎఫ్ చైర్మన్ గా ఏలేశ్వరం ప్రైవేట్ స్కూల్స్ మండల అసోసియేషన్ సభ్యుడు డి శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



సుప్రీంకోర్టు ఉత్తర్వులు ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రైవేటు విద్యాసంస్థల్లో 25 శాతం సీట్లు కేటాయింపు పర్యవేక్షణకై మరియు కేటాయించిన సీట్లకు ఇచ్చే ఫీజును నిర్ణయించుటకై ఏర్పరిచిన కమిటీలో రాష్ట్ర విద్యాశాఖ అధికారులు తో పాటుగా యునైటెడ్ ప్రైవేట్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్స్ ఫెడరేషన్ చైర్మన్ గా ఉన్న ఏలేశ్వరం ప్రైవేట్ స్కూల్స్ మండల్ అసోసియేషన్ కి చెందిన డి. శ్రీనివాసరావు ని ఒక కమిటీ మెంబర్ గా తీసుకోవడం జరిగింది. సెల్ఫ్ సస్టైనింగ్ సింగిల్ మేనేజ్మెంట్ స్కూల్స్ యొక్క వాణిని బలంగా వినిపించడానికి ఇది ఒక గొప్ప అవకాశం అని ఏలేశ్వరం మండల ప్రైవేట్ స్కూల్స్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ సుంకర రాంబాబు .. ఏలేశ్వరం పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ డివివి సత్యనారాయణ ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ యూ పి ఈ ఐ ఎఫ్ చైర్మన్ బాధ్యతను కల్పించిన యు పి ఈ ఐ ఎఫ్ ఫౌండర్ మతకుమల్లి శ్రీవిజయ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ ప్రైవేటు విద్యాసంస్థల యొక్క సాధకబాధకాలను కమిటీ ద్వారా ప్రభుత్వానికి తెలియ చేస్తానని హామీ ఇచ్చారు.

# వేసవిలో పశువులకు నీటి ఇబ్బంది లేకుండా ఉండేందుకే నీటి తొట్టెలు.

ప్రజా భూమి గండేపల్లి.

వేసవికాలంలో పశువుల దాహార్తిని తీర్చేందుకు అధికంగా పశువులు ఉండే పరిసరాల్లో నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం, శాసనసభ్యులు నెహ్రూ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఏపీవో గంగాభవాని అన్నారు.దానిలో భాగంగా మంగళవారం గండేపల్లి మండలంలో నీలాద్రి రావుపేట గ్రామంలో సర్పంచ్ ములంపాక సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం నీటి తొట్టెలు కట్టేందుకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమం గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు కురుకూరి వీర వెంకట చౌదరి ఆధ్వర్యంలో గ్రామస్తులు పాల్గొని నీటి కుంట నిర్మాణానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ తొట్టెలకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు సుమారు 35 వేల రూపాయలు ఎస్టిమేట్ కాస్ట్ ఇవ్వటం జరిగింది. అదేవిధంగా మండలంలో సుమారు తొమ్మిది గ్రామాల్లో సుమారు 19 నీటి తొట్లను నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ దారబల్ల శివ గోవిందు, చిట్యాల అప్పారావు, చిట్యాల బాబ్జి, కందుల జెమిని, తంగెళ్ల అప్పారావు, పరిమి సత్యనారాయణ, దారబల్ల సద్గురుమూర్తి, కార్యదర్శి తరంగిణి,ఏపీవో గంగాభవాని,ఈసీ రమేష్, కూటమి నాయకులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, తదితరులుపాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడం నా బాధ్యత- జగ్గంపేట శాసన సభ్యులు జ్యోతుల నెహ్రూ

## ర్యాలీగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్చాలని కోరిన ఎమ్మెల్యే నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలం ఇర్రిపాక గ్రామంలో గల మండల ప్రజాపరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాల నందు యు.టి.ఎఫ్, జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో "మన ఊరు బడి- మన అందరి బడి" అనే పాఠశాలలో నమోదు పెంపుదల కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా విచ్చేసిన జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే బాధ్యత తనది అని, ఈ ప్రభుత్వ పాఠశాలలో నమోదు పెంచడానికి గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అందరూ కలిసి ఉమ్మడిబాధ్యత వహించడం ద్వారా మాత్రమే ప్రభుత్వం పాఠశాలలు బలోపేతం అవుతాయని తెలియచేశారు. ర్యాలీ నిర్వహించి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ పాఠశాలలో మీ పిల్లలను చేర్పించాలని అన్నారు. ఇర్రిపాక , నరేంద్రపట్నం గ్రామంలో గల ప్రాథమికోన్నత పాఠశాలలను , ఉన్నత పాఠశాలలు గా అప్ గ్రేడ్ చేయడమైనది. వాటి కొనసాగింపు బాధ్యత గ్రామస్తులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఉమ్మడిగా తీసుకోవాలని సూచించారు. అవసరమైన సహాయసహకారాలు తాను అందిస్తానని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో యు.టి. ఎఫ్. జిల్లా అధ్యక్షులు సి.హెచ్. సూరిబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వం జి.ఓ. నం. 117 ద్వారా ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేసిందని, దానిని ఇప్పటి ప్రభుత్వం రద్దు చేసిందనీ, ప్రభుత్వం పాఠశాల వ్యవస్థను బలోపేతం చేసే విధముగా చర్యలు, ఈ ప్రభుత్వం తీసు కుంటుందని ఆశిస్తున్నాము అని తెలియచేశారు. ఉపాధ్యాయుల ఆర్థిక హక్కులకోసం మాత్రమే కాకుండా పాఠశాలలో నాణ్యతను పెంచడానికి, ప్రభుత్వం పాఠశాలల బలోపేతానికి యు.టి.ఎఫ్. ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలియచేశారు.

### ఉచిత పోలిసెట్ కోచింగ్

అందులో భాగంగా పదవ తరగతి పూర్తి అయిన విద్యార్థుల కొరకు ఉచిత పోలిసెట్ కోచింగ్ ను స్థానిక జగ్గంపేట యు.టి.ఎఫ్. హోమ్ నందు ఏప్రిల్ 3వ తేది నుంచి నిర్వహిస్తుందని తెలియజేశారు. ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉచిత పాలీ సెట్ కొరకు సంప్రదించాల్సిన నంబర్లు 9866302442 ,9059563337,9966270567. ఈ కార్యక్రమానికి సంధానకర్తగా యు.టి.ఎఫ్. జిల్లా కార్యదర్శి పి.వి.వి. సత్యనారాయణ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు సాయిరాం జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్ ,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ రాజబాబు , మండల యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకటేశ్వరరావు , బాలాజీ యుటిఎఫ్ కార్యకర్తలు జనవిజ్ఞాన వేదిక కార్యకర్తలు మండల విద్యాశాఖ అధికారి 1 మరియు 2 ఆర్.స్వామి, సుబ్రమన్యేశ్వరరావు గ్రామ పెద్దలు, స్థానిక గ్రామస్తులు ఉపాధ్యాయులుాపాల్గొన్నారు.



# జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ పెళ్లి కానుక రూ.20,000ల చెక్కు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా వివాహం జరిగిన పె దింటి ఆడబిడ్డకు 20,000 పెళ్ళికానుక కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ అందిస్తున్నారు. అందులో భాగంగా మంగళవారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతులమీదుగా కృష్ణవరం గ్రామానికి చెందిన చెన్నం శెట్టి జయలక్ష్మి కి 20 వేల రూపాయలు చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గంలో 18 సంవత్సరాల పూర్తి చేసుకుని వివాహం చేసుకుంటున్న పేదింటి ఆడబిడ్డకు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా 20 వేల రూపాయలు చెక్కును అందిస్తున్నామని పెళ్లికి తొమ్మిది రోజులు ముందు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జాస్తి వసంత్, బోదిరెడ్ల సుబ్బారావు, గద్దె మారుతి పాల్గొన్నారు.

# డాక్టర్ గజరావు సీతారామ స్వామి సేవలు చిరస్మరణీయం

## ఆయనకు సంగీతం, సాహిత్యం పట్ల ప్రత్యేక అభిమానమని వక్తలు వెల్లడి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లాపిఠాపురం టౌన్ లోసహృదయ మిత్రమండలి వారి ఆధ్వర్యంలో కీర్తిశేషులు డాక్టర్ గజరావు సీతారామస్వామి సంతాప సభ పిఠాపురం భారత్ పబ్లిక్ స్కూల్ పుల్లయ్య కాలవ వీధి నందు జరిగింది. ఈ కార్యక్రమానికి మిత్రమండలి అధ్యక్షులు తోట శ్రీనివాస్ అధ్యక్షత వహించగా పి.గంగాపావని (నివాళి గీతాలపన మృత్యువ నీవెంత టక్కరివి) చేశారు. పలువురు సాహితీ మిత్రులు, చిన్ననాటి స్నేహితులు, బంధువర్గం ఈ కార్యక్రమానికి హాజరై డాక్టర్ గజరావు సీతారామస్వామి సేవా కార్యక్రమాలు, సంగీతం, సాహిత్యం పట్ల ప్రత్యేక అభిమానం గురించి, గుప్త దానాలు గురించి, సామాజిక సేవ అభ్యుదయ భావాల గురించి వివరించారు. సహృదయ మిత్రమండలి ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ సమాజానికి ఉపయోగపడే ఒక వ్యక్తి మనందరిని వదిలి వెళ్లిపోవడం చాలా బాధాకరం, విచారణకరం అన్నారు. సహృదయ మిత్రమండలికి తాను ఏ విధమైన కార్యక్రమం తలపెట్టిన దానికి డాక్టర్ సీతారామస్వామి అడిగిన వెంటనే కాదనికుండా వేసవి శిక్షణ తరగతుల నుండి ఆరోగ్య శిబిరాల వరకు తమ వంతు సాయం చేస్తూ ఉండేవారని తెలియజేశారు. ప్రముఖ కవి అద్దేపల్లి ప్రభు మాట్లాడుతూ ఆయన చేసిన సేవ అజరామమం.. మనిషి లేకపోయినా ఆయన చేసిన పనులు మరింత కాలం గుర్తుంటాయి. ఆయన సేవలను ఎవరు మర్చిపోలేరు ఆయనతో ఉన్న అనుబంధాన్ని పంచుకున్నారు. మరొక ప్రముఖ కవి, యువ రచయిత అవధానుల మణిబాబు మాట్లాడుతూ బహుముఖ ప్రజ్ఞాశీలి, సంగీతానికి, సాహిత్యానికి, నృత్యానికి వారధి డాక్టర్ సీతారాం స్వామి వదికిపోవడం ఆయన గొప్పతనం అన్ని రంగాలకు ఆయన లేకపోవడం తీరంలోని తెలియజేశారు. సంతాప సభ తీర్మానం హాజరైన సభ్యులు సమక్షంలో ప్రతి సంవత్సరం కీర్తిశేషులు డాక్టర్ గజరావు సీతారామ స్వామి వర్ధంతి రోజున ఘనమైన సాహితీ సభను ఆయన పేరు మీద ఏర్పాటు చేయాలని నిర్వహించాలని తీర్మానించారు. ఈ కార్యక్రమానికి తోట శ్రీనివాస్, చిన్నారి సతీష్, గంగాపావని, మేకా మన్మధరావు, అద్దేపల్లి ప్రభు, గట్టి శ్రీకృష్ణదేవరాయులు, పిఠాపురం మహారాజా తనయుడు నాయన బాబు, నేమిచెట్టి గంగబాబు, డాక్టర్ నక్కా సూర్యనారాయణ, బండి రాజ్కుమార్, అవధానుల మణిబాబు, కొరుప్రోలు గౌరీ నాయుడు, చ్కైతన్య మిరియాల, వరద వీరభద్రరావు, కొమ్మనపల్లి అప్పారావు మొదల్కైన వారు ఈ కార్యక్రమానికి హాజరై డాక్టర్ గజరావు సీతారామ స్వామి పట్ల ఉన్న ప్రేమను వారితో ఉన్న పరిచయాలను అనుభవాలను పంచుకోవడం జరిగింది.

# పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

## తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట లో డొక్కా సీతమ్మ క్యాంటీన్ ఈరోజు అన్నదానానికి ఆర్థిక సహాయం అందించిన రామచంద్రపురం జన సైనికుడు నాగుమల్లి మణికంఠ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేట టౌన్ పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. ఈరోజు యొక్క మహా అన్నదాన కార్యక్రమానికి ఆర్థిక సహాయం అందించిన రామచంద్రపురం గ్రామానికి చెందిన జనసైనికుడు నాగమల్లి మణికంఠ. నాగమల్లి మణికంఠ గారి సతీమణి వీరమణి పుట్టినరోజు సందర్భంగా ఈ కార్యక్రమానికి ఏర్పాటు చేసినట్లు మణికంఠ తెలిపారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జి తుమ్మలపల్లి రమేష్ హాజరై పేదలకు స్వయంగా అన్నం వడ్డించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ గారు ఆధ్వర్యంలో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారని,ప్రతివారం పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో నాగుమల్లి మణికంఠ రాజనాల శ్రీను, మాదారపు వీరబాబు,సూరపురెడ్డి నరేష్,కురుమళ్ళ నాగేశ్వరావు, సత్తి సోమరాజు, గంధం శ్రీనివాస్,డ్రిల్ మాస్టారు,కనకరాజు, సతీష్ ఇతరులు పాల్గొన్నారు



# ఎస్సీ వర్గీకరణకు ఆమోదం తెలపకుండా, మాదిగలపై కక్ష సాధింపులకు పాల్పడుతున్న వైఎస్ జగన్

ప్రజా భూమి జగ్గంపేట



కాకినాడ జిల్లా జగ్గంపటలోని ఆర్ & బి ట్రావెల్స్ బంగ్లా గెస్ట్ హౌస్ ప్రాంగణంలో మంగళవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ అవార్డు గ్రహీత, సామాజిక పరివర్తకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మెస్ పి జిల్లా ప్రధాన కార్యదర్శి, జగ్గంపేట నియోజకవర్గం పరిశీలకులు దూలపల్లి వెంకటరమణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ అమలుపై వ్యతిరేకిస్తున్న వైయస్ జగన్మోహన్ రెడ్డికి వ్యతిరేకంగా మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి కాకాడ నూకరాజు మాదిగ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ ఏదైతే ఎస్సీ వర్గీకరణ కోసం 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటం ఫలితంగా మందకృష్ణ మాది ఉద్యమాల పలితంగా దేశంలోనే అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆయా రాష్ట్రాల్లో ఉండబడే అసెంబ్లీ సమావేశాల ద్వారా ఎస్సీల వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టుకోవచ్చుని తీర్పునివ్వడం జరిగిందన్నారు. అదే కోణంలో దేశంలో ఉండబడే అన్ని రాజకీయ పార్టీలు మేధావులు కుల సంఘాలు మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు.ఈ విధంగా జరిగిన పోరాటంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ కూడా 30 సంవత్సరాల సుదీర్ఘ పోరాటాన్ని సుప్రీంకోర్టు ద్వారా అన్ని కమిషన్లు పరిశీలించి ఎస్సీ వర్గీకరణ న్యాయమైనదేనని ఎస్సీల్లో ఉండబడే 59 ఉప కులాలకు సమాన న్యాయం జరుగుతుందని ఇది బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి అనుకూలమని పేర్కొన్నారు అన్నారు. అయితే ప్రధాన ప్రతిపక్ష హోదా లేని వైసిపి నాయకుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి అసెంబ్లీలో పాలకమండలి వర్గీకరణకు ఆమోదం తెలపకుండా మాదిగలపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఇది సామాజిక వివక్షతగా మిగతా 58 ఉప కులాలు పై వ్యక్తిగత కక్షగా చూపిస్తున్నారని నూకరాజు మాదిగ దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అనంతరపు రాజు మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షుడు వల్లూరి సత్తిబాబు మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఆరుగోలు పండు, ఎం.ఎస్.పి మండల ఇన్చార్జ్ చీకట్ల నాగరాజు, జగ్గంపేట మండలం ఇంచార్జ్ పోసిపోయిన రవికుమార్, కర్రి రాజు, నాగబాబు పాల్గొన్నారు..

## మట్టి రవాణాతో కూలిపోతున్న వంతెన గ్రామస్తుల ఆందోళన

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమజిల్లాఊడిమూడి లంక గ్రామం నుండి నిర్వహిస్తున్న మట్టి రవాణా తో గంటి పెదపూడి వద్ద కాలువ పై వున్న వంతెన ధ్వంసం అవుతున్నట్టు ఆ గ్రామస్తులు మంగళవారం నిరసన చేపట్టారు. గ్రామ సర్పంచ్ దంగేటి అన్నవరం, కొందరు గ్రామస్తులతో కలిసి ఈ నిరసనకు దిగారు. మట్టి రవాణా చేపడుతున్న లారీలను వారు అడ్డుకున్నారు. తమ గ్రామంలో ఉన్న వంతెన మీద నుండి కాకుండా వేరొక చోట నుండి మట్టిని తరలించుకోవాలని డిమాండ్ చేశారు. లారీలతో మట్టిని వంతేన మీదుగా తరలించడం వలన వంతెన బలహీన పడడంతో పాటు, సురక్షిత త్రాగునీటి పైప్ లైన్లు కూడా ధ్వంసం అవుతున్నాయని వారు వాపోయారు. లారీలు వేగానికి వృద్దులు చిన్నపిల్లలు భయాందోళన కు గురవుతున్నారని ఆరోపించారు ఆందోళన చేపడుతున్న వారితో ఎస్ఐ శివకృష్ణ చర్చలు జరిపి వంతెనకు సంబంధించిన ఇబ్బందులు ఏమైనా ఉంటే తహసీల్దారు శ్రీ పల్లవితో మాట్లాడుకోవాలని సూచించడంతో వివాదం సద్దుమణిగింది. అదేవిధంగా ఊడిమూడి లంక నుండి కొన్ని అనుమతులు పేరిట సాగుతున్న మట్టి రవాణా అక్రమాల బాటలో నడుస్తుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. లారీలతో తరలిస్తున్న మట్టిని ఇటుక బట్టీలకు, ఇండ్ల స్థలాల మెరక చేసేందుకు తరలిస్తూ కొందరు వ్యక్తులు భారీ ఎత్తున సొమ్ములు చేసుకుంటున్నారని వారు ఆరోపించారు. అక్రమంగా తరలి పోతున్న మట్టని నిలుపుచేయాలని వారు డిమాండ్ చేసారు.

## మాజీ మంత్రి విశ్వరూప్ ను అభినందించిన కాట్రేనికోన ఎంపి పి కోలాటి సత్యవతి

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండల పరిషత్ అధ్యక్షురాలుగా ఎన్నికైన వైసిపికి చెందిన కోలాటి సత్యవతి అమలాపురంలో మాజీమంత్రి జిల్లా వైసిపి అధ్యక్షులు పిని పే విశ్వరూప్‌ను మంగళవారం కలసి అభినందించారు. తనను ఎంపిపిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. తనపై పెట్టిన బాధ్యతను తప్పక నెరవేర్చిపార్టీకి కట్టబడి పనిచేస్తాన న్నారు. ఈకార్యక్ర మంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి చెల్లుబోయిన శ్రీనివాసరావు అమలాపురం జడ్ పి టిసి పందిరి శ్రీ హరి మ్యున్సిపల్ కౌన్సిలర్ చిట్టూరి పెదబాబు చిత్రపు రామకృష్ణ తిక్కిరెడ్డి వెంకటేష్ పాల్గొన్నారు.

## గొల్లపాలెం పిహెచ్ సిలో ఫైలేరియా కిట్లు పంపిణి

కాజులూరు,ప్రజాభూమి.



కాజులూరు మండలం గొల్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫైలేరియా కిట్స్ ను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్. సౌజన్య ,కరప సబ్ యూనిట్ అధికారి నాగబాబు ఆధ్వర్యములో పలువురు ఫైలేరియా వ్యాధిగ్రస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ సౌజన్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం అందించే ఈ టైలర్ కిట్లు మొత్తం 112 కిట్లు రావడం జరిగిందని వాటిని ఈరోజు పిహెచ్సి పరిదిలో గల ఆయా సబ్ పి హెచ్ ఎల్ లో పంపిణీ చేయడం జరిగిందని అన్నారు అలాగే ఈవ్యాధి గ్రస్తులు కాళ్ళకు చెప్పులు నిరంతరం ధరించాలని,పుండ్లు, ఏదైనా తేడా కన్పిస్తే వెంటనే ఆసుపత్రికి రావాలని డాక్టర్ సౌజన్య సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రేయ,ఎంపీహెచ్ఈవో వైకుంత రావు, హెచ్ ఎస్ సామ్యేలు,రాజారావు,పారామెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కళారత్న అవార్డు గ్రహీత రాముని అభినందించిన మోడరన్ అధినేత జీవి రావు

ప్రజాభూమి,రామచంద్రపురం:




రాష్ట్ర ప్రభుత్వం సృజనాత్మకత, సాంస్కృతిక సమితి, భాషా సంస్కృతి శాఖ ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా ప్రధానం చేసిన కళారత్న (హంస) పురస్కారం -2025 ను రామచంద్రపురంకు చెందిన బుర్రకథ కళాకారుడు గొర్రెల రాముకి సీఎం చంద్రబాబు అందజేసిన సందర్భంగా ఆయన ని మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు అభినందించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ గతములో మోడరన్ ఫౌండేషన్ ద్వారా జి. వి.రావు తనకు కళా రత్న పురస్కారం అందజేస్తారని గుర్తు చేశారు. ఆ పురస్కారం తనకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచిందని, ఆపరంపర నేటి రాష్ట్రస్థాయి ప్రతిష్టాత్మక అవార్డు తీసుకోవడానికి ఆలంబనగా నిలిచిందన్నారు. అనంతరం జి.వి.రావు మాట్లాడుతూ ప్రముఖ కళాకారులు గొర్రెల రాముకి ప్రతిష్టాత్మక ఉగాది పురస్కారం దక్కడం రామచంద్రపురం పట్టణానికే గర్వకారణమని పేర్కొన్నారు. ఆయన దక్కిన పురస్కారం పట్ల మోడరన్ విద్యాసంస్థలు యావత్తు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తులో రాము మరిన్ని ఉన్నతమైన పురస్కారాలు పొందాలని అభిలాషించారు.గొర్రెల రాము తన కళా ప్రదర్శన ద్వారా సమాజంలో చైతన్యాన్ని తీసుకు వచ్చారని కొనియాడారు.

## డయాలసిస్ పేషంట్ భార్యకి పెన్షన్ పంపిణీ.

ప్రజాభూమి, రామచంద్రపురం.

డయాలసిస్ వ్యాధితో బాధపడుతూ మరణించిన మృని భార్యకు పెన్షన్ అందజేశారు.డయాలసిస్ వ్యాధితో బాధపడుతున్న మాజీవార్డ్ మెంబర్‌కి పదివేల రూపాయలు పెన్షన్ మంజూరు కావడంతతోగత ఆరు నెలలు అందజేశారు. ఈ మేరకు రామచంద్రపురం మండలంవెల్ల గ్రామపంచాయతీ వెల్ల సావరంలో మాజీ వార్డ్ మెంబర్ చేనేత కార్మికుడు నిల్లాపెద్దబ్బులు గత వైసీపీ ప్రభుత్వం నుంచి డయాలసిస్ వ్యాధితోబాధపడుతున్నప్పుటికి ఆయన ఎన్నిసార్లు పెన్షన్ కి అర్జీ పెట్టిన పెన్షన్ అనేది రాక అనేక ఇబ్బందులు పడేవారు. దీంతో కూటమి ప్రభుత్వం వచ్చిన రెండు నెలలకి స్థానిక నాయకులు రామచంద్రపురం టిడిపి బండారం రామచంద్రపురం మండల యూనిట్ ఇన్చార్జి కిరణ్ కిషోర్ చొరవతో ఆయనకు పెన్షన్ 10,వేల రూపాయలు ఫంక్షన్ మంజూరు చేయించారు . కానీ ఆయన పెన్షన్ ఆరు నెలలు మాత్రమే తీసుకుని డయాలసిస్ వ్యాధితో బాధపడుతూ ఫిబ్రవరి 26 తారీఖున తుది శ్వాస విడిచారు.దీంతో మళ్ళీ అదే చోరవతో చింతలపూడి కిరణ్ కిషోర్ ఆయన భార్య నిల్లా సావిత్రికో వితంతు పెన్షన్ ఏప్రిల్ నెలలో ఇప్పించగలిగారు. ఈ యొక్క పెన్షన్ వెల్ల జనసేన ఇంచార్జ్ ఆకుల సతీష్ , జనసేన నాయకులు వట్టికూటి కామేష్, ఆకుల సురేష్, చింతలపూడి కిరణ్ కిషోర్ , టిడిపి నాయకులు శలా అంకయ్య, బేసి వెంకటరమణ, చేతుల మీదుగా మంగళవారం అందజేశారు.దీంత పెన్షన్ అందుకున్న సావిత్రి ఈసందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.



## నైపుణ్యం మీది-ఉపాధి కల్పన మాది: రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాస్.

ప్రజాభూమి, కాజులూరు.






మహిళా పారిశ్రామిక వేత్తలను తయారు చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని ఇందుకోసం మీరు ఎంచుకున్న వృత్తిలో నైపుణ్యం సంపాదించాలని , తద్వారా ఉపాధి కల్పించడం మా భాధ్యత అని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. మహిళల్లో ఆత్మ గౌరవం,ఆర్థిక స్వావలంబన సాధించే లక్ష్యంతో ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందని మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన కాజులూరు మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ, వినికిడి యంత్రాల పంపిణీ, ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ, ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాలను మంత్రి సుభాష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన 9 నెలల్లో 8 లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు రాష్ట్రానికి తేవడం జరిగిందని పేర్కొన్నారు .మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ ద్వారా ఉచిత కుట్టు మిషన్ శిక్షణా కేంద్రాలను ప్రారంభించి మహిళలలో నైపుణ్యాభివృద్ధిని పెంచే దిశగా కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ వెల్ఫేర్ లిమిటెడ్ ఆధ్వర్యంలో 120 మంది18 నుంచి 50 సంవత్సరాల వయస్సు గల మహిళలకు 3 నెలలపాటు (90 రోజులు )కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణ తరగతులు బ్యాచుల వారీగా ఉదయం, సాయంత్రం ఇస్తామన్నారు. కుట్టు మిషన్ నేర్చుకునే మహిళలు ప్రతిరోజు క్రమం తప్పకుండా హాజరై నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలన్నారు. శిక్షణ కేంద్రానికి హాజరయ్యే మహిళలకు ప్రతిరోజు బయోమెట్రిక్ హాజరు నమోదు చేయడం జరుగుతుందని, కనీసం 75 శాతం హాజరు కలిగిన నైపుణ్యం సాధించిన మహిళలకు శిక్షణ చివరి రోజున కుట్టు మిషన్ ఉచితంగా ఇవ్వడంతోపాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సర్టిఫికెట్ జారీ చేయడం జరుగుతుందన్నారు. అవసరమైతే జిల్లావ్యాప్తంగా ప్రత్యేకంగా ఒక వ్యవస్థను ఏర్పాటు చేసి కుట్టడానికి బట్టల ఆర్డర్లు శిక్షణ పొందిన మహిళలకు వచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా బ్యూటీ పార్లర్, ఎంబ్రాయిడరీ కోర్సుల కూడా ఉచితంగా నేర్పిస్తామన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో భర్తలను కోల్పోయిన వారు సుమారుగా 180 మంది వరకు గుర్తించామని అన్నారు. వీరిచేత చిన్న, మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు చేయిస్తామని, 40 సంవత్సరాల లోపు వితంతువులకు ఎంబ్రాయిడరీ కోర్స్ ఉచితంగా నేర్పిస్తూ సి ఎస్ ఆర్ నిధుల ద్వారా రోజుకు రూ.300 రూపాయలు వేతనం ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయంలో కూడా మహిళలకు శిక్షణ ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడానికి ప్రత్యేకంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. త్వరలో రామచంద్రపురం పట్టణంలోని వీఎస్ఎం కళాశాలలో నియోజకవర్గంలోని పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ చదువుకున్న వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఈ ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వావలంబన సాధించే దిశగా మహిళలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ శ్రీనివాస్, జిల్లా సర్వ శిక్ష అభియాన్ ప్రాజెక్ట్ అధికారి పి వేణుగోపాలరావు, కాజులూరు తహసిల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్, ఎంపీడీవో జె. రాంబాబు, అలింకో ప్రతినిధులు, కూటమి నాయకులు, అధికారులు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థాయిలో పింఛన్లు పంపిణీ అవినీతికి తావులేకుండా జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా ఇన్చార్జి అధికారిపటాన్ శెట్టి రవి శుబాష్

ప్రజాభూమి అమలాపురం



సామాజిక భద్రతా పింఛన్లు క్షేత్ర స్థాయిలో అవినీతికి అక్రమాలకు తావు లేకుండా పంపిణీ చేయడమే ప్రభుత్వ లక్ష్యం అని జిల్లా ఇంచార్జ్ అధికారి పటాన్ శెట్టి రవి శుభాష్ అన్నారు. మంగళ వారం స్థానిక రూరల్ మండల పరిధిలోని సవర ప్పాలెం గ్రామంలో ఉద్యో గుల ద్వారా ఇంటింటికి వెళ్లి సామాజిక భద్రత పింఛన్లు అందిస్తున్న తీరును పరిశీలించారు. ఫేషియల్ యాప్ లో నమోదు అక్విటెన్స్ స్వీకరణ ప్రక్రియలను ఆయన తనిఖీ చేసారు. పం పిణీ పరంగా గుర్తించిన చిన్న చిన్న లోపాలపై పలుసూచనలు ఇచ్చారు. లబ్ధిదారుల సంతృప్తే స్థాయిలను ఆయన అడిగి తెలు సుకున్నారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రభుత్వ సేవలలో నూటికి నూరు శాతం నాణ్యత కనిపిం చాల న్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ప్రజలు పూర్తి గా సంతృప్తి చెందేలా కార్యక్రమాల అమలు చేయడంపై అన్ని స్థాయిలలో ప్రభుత్వం దృష్టి పెట్టిందని తెలి పారు. సంతృప్తే కొలమానంగా వివిధ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తూ ఐ వి ఆర్ ఎస్ తదితర విధానాల ద్వారా లబ్ధిదారుల నుం డి సేకరించిన అభిప్రా యాల ఆధారంగా జిల్లా లకు గ్రేడ్లను ఇవ్వడం జరుగుతుందన్నారు జిల్లావ్యాప్తంగా 2 లక్షల 35 వేల 887 మంది పింఛన్దారులు ఉన్నారని వీరికి రూ 100 కోట్ల 90 లక్షలు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు క్షేత్ర స్థాయిలో ఎంపీ డీవోలు మున్సిపల్ కమిషనర్లు ప్రత్యేక అధికారులు సమన్వయంతో పనిచేసి పింఛన్లు పంపిణీ సజా వుగా సాగేలా మార్గ నిర్దేశం, దిశా నిర్దేశం చేస్తున్నారని ఆ దిశగా సచివాలయ సిబ్బంది కూడా పనిచేసి సంతృప్తే కొలమానంగా విజయ వంతంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి ఇబ్బంది లేకుండా లబ్ధిదారులకు ఇంటి వద్ద పింఛన్ మొత్తాన్ని అందించేలా చూడాలన్నారు. మొదటి రోజు వివిధ కారణాల మూలంగా ఎవరైనా మిగిలి ఉంటే రెండో రోజు ఆ ప్రక్రియను పూర్తి చే యాలన్నారు. లబ్ధిదారు ల ఇళ్ల వద్ద నుంచి ఎక్కు వ దూరంలో పింఛన్ పంపిణీ చేయాల్సి వస్తే అందుకు తగిన కార ణాన్ని ఎన్టీఆర్ భరోసా మొబైల్ యాప్ లో నమోదు చేయాలన్నారు సమాజంలో పేద బల హీన వర్గాలు వృద్ధులు వికలాంగులు కష్టాలను గుర్తించిన ప్రభుత్వం ఇంటి వద్ద పింఛన్ అందించాలని సంక ల్పించిందన్నారు ప్రజలకు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్ర మాల పట్ల కూడా అవగా హనను పెంపొందించా లన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి సాయినాథ జై చంద్ర గాంధీ ఎంపీడీవో వి బాబ్జి రాజు డీపీఎం అన్నపూర్ణ సచివాలయ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## ఉప్పలగుప్తం మండలపరిషత్ పీఠం కదలనుందా ?

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా లో వైఎస్ఆర్ పార్టీ ఆధిపత్యం లో నడుస్తున్న ఉప్పలగుప్తం మండల పరిషత్ పీఠం కదలక తప్పదంటున్నారు ఆ పార్టీ శ్రేణులు. మండలపరిషత్ పీఠం జనరల్ మహిళకు కేటాయించడంతో దానిపై ఆశలు పెట్టుకుని వై సి పి శ్రేణులు ఇద్దరు పోటీ పడి పార్టీ కి ఎంతో సొమ్ము ఖర్చు చేసారు. చల్లపల్లి 2 సెగ్మెంట్ నుండి పోటికి ఎవరు నామినేషన్ వేయకుండా దంగేటి రాంబాబు సతీమణి వీర అచ్చుత జానకి ఒక్కరే నామినేషన్ వేసి ఏకగ్రీవంగా విజయం సాధించారు. ఇలావుండగా ఉప్పలగుప్తం ఒన్ నుండి చిక్కం బాలసుబ్రహ్మణ్యం సతీమణీ చిక్కం త్రినాధ 1156 ఓట్లు మెజారిటి తో విజయం సాధించారు మొత్తం 17 సెంగ్మెంట్ లుండగా పదకొండు సెగ్మెంట్లు లో వైసిపి విజయం సాధించడంతో వైసిపి లో జనరల్ స్థానాలు నుండి విజయం సాధించిన మహిళ లు ఎంపిపి పీఠం పై ఆశలు పెంచుకున్నారు. పార్టీ పుట్టి నప్పటినుండి ఎంపిపి పీఠం పైఆశలు పెంచుకున్న దంగేటి రాంబాబు తనకు అవకాశం రాకపోయినా తన కుటుంబంలోనే ఉండాలని పట్టు పట్టగా అప్పటి అధికారంలో ఉన్న మంత్రి పినిపే విశ్వరూప్ వద్ద పార్టీ శ్రేణులు అంతా జెంటిల్ మెంట్ ఒప్పందం చేసుకున్నారు. సంవత్సన్నర కాలం చిక్కం త్రినాధకు అవకాశం ఇచ్చేలా అప్పటి ఒప్పందాల ప్రకారం మూడు న్నర సంవత్సరాలు కావడంతో త్రినాధ వర్గీయులు జెంటిల్ మెంట్ ఒప్పందాన్ని తెరపైకి తీసుకు రావడంతో పీఠం చేజారి పోకుండా దంగేటి రాంబాబు తోట త్రిమూర్తులు ద్వారా రాజ కీయం నడిపి సభ్యులు చేజారి పోకుండా తన ప్రయ త్నాలు తాను చేసుకుని సభ్యులందరికి విందు ఏర్పాటు చేసి ఊపిరి పీల్చుకున్నా జెంటిల్ మెంట్ ఒప్పందం అమలు జరపవల సిందే నంటు త్రినాధ్ వర్గీ యులు తాడో పేడో తేల్చి కుంటాం అంటు వారిప్రయత్నాలు వారు చేపడుతున్నారు. అవిశ్వాస తీర్మానం పెట్టేందుకైనా సిద్దమే ఆంటున్నారు. ఈ నేపద్యంలో తోట త్రిమూర్తులు ను త్రినాధ్ వర్గీయులు సన్నవిల్లి నంగవరం ఎంపిటిసి అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసిపి మహిళా విభాగం అధ్య క్షురాలు వంగాగిరిజా మోట్టూరి సత్తెం కాపు జున్నూరి వెంకటేశ్వర రావు కలసి పరి స్థితి వివరించి నట్టుగా సమాచారం. అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు పది మంది సభ్యులు అవసరం కాగా జనసేనకు ముగ్గురు టిడిపికి ముగ్గురు ఉండగా ఒక ఎంపిటిసి టిడిపి వైపు వెళ్లింది. ఇద్దరు వైసిపి సభ్యులు త్రినాధ వైపు వున్నారు. మొత్తం పది మందికలిపి తమ వైపు త్రిప్పుకునేందుకు కూటమి నాయకులు వారి ప్రయత్నాలు వారు ప్రారంభించినట్టు సమాచారం. అవిశ్వాస తీర్మాణం పెట్టేందుకు తెరచాటున ప్రయత్నాలు చేపడుతుండగా కూటమి ప్రభుత్వం అధికారంలో వున్నందున సభ్యులు ఏ నిర్ణయంతీసుకుంటారో అనే ఉత్కంఠ వైసిపిలో ఉత్పన్నం అవుతుంది. సభ్యులు ఏ వల లో చిక్కుకుంటారో వేచిచూడాల్చిందే.

## ఈనెల 6 లోగా కుటుంబ సాధికార సారధుల ప్రక్రియ పూర్తి చెయ్యాలి

### పార్టీ సభ్యత్వ కార్డులు అందజేసిన మంత్రి సుభాష్

ప్రజాభూమి,రామచంద్రపురం.



తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కుటుంబ సాధికార సారధులు (కె ఎస్ ఎస్) ప్రక్రియ ఈనెల 6 తేదీ లోగా పూర్తిచేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ పార్టీ నాయకులను ఆదేశించారు. మంగళవారం రామచంద్రపురంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి తండ్రి సత్యం అధ్యక్షతన నియోజకవర్గ మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్ ఇన్చార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సాధికార సారధుల పేరిట నూతన వ్యవస్థకు శ్రీకారం చుట్టారని, ప్రతి 30 కుటుంబాలకు ఈ సాధికార సారథులు ఇన్చార్జిలుగా వ్యవహరిస్తారన్నారు. ఈ నియమకాల్లో మహిళలకు కూడా సమ ప్రాధాన్యత కల్పిస్తామన్నారు. పార్టీను అన్ని రకాలుగా బలోపేతం చేసేందుకు, ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు తెలిసేలా కుటుంబ సాధికార సారధులు వ్యవహరిసారన్నారు. అలాగే పార్టీ పంపిన సభ్యత్వ కార్డులు త్వరితగతిన సభ్యులకు అందజేయాలని సూచించారు. సత్యం మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో, సమన్వయంతో పనిచేయాలన్నారు. క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉంటే మంత్రి సుభాష్ దృష్టికి తీసుకురావాలన్నారు. పార్టీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పార్టీ పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ సమావేశంలో ఆయా మండలాల అధ్యక్ష కార్యదర్శులు, క్లస్టర్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రిలో జిల్లా మలేరియా అధికారి ఆకస్మిక తనిఖీ

ప్రజాభూమి,రామచంద్రపురం.



రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిలో జిల్లా మలేరియా అధికారి నక్క వెంకటేశ్వరరావు మంగళవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈసంధర్భంగా ఆసుపత్రిలో గల లేబరేటరీలో జరుగుతున్న పరీక్షల వివరాలను అడిగి తెలుసుకున్నారు .ల్యాబ్ రికార్డులు వెరిఫికేషన్ చేసారు. ఈసందర్భంగా ఆయన డెంగ్యూ కేసులు గురించి అడిగి తెలుసుకున్నారు . అలాగే డెంగ్యూ కి సంబంధించిన ఏవైనా టెస్టులు ఉంటే త్వరితగతిన ఇవ్వాలని సందర్భంగా ఆదేశించి పలు సూచనలు చేసారు.ఈతనిఖీలో సబ్ యూనిట్ అధికారి,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభూమి



# వార్డుల్లో సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజాభూమి, పులివెందుల



వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి మున్సిపల్ కమిషనర్ రాముడులు అన్నారు. మంగళవారం స్థానిక మారుతీ థియేటర్ సమీపంలో నీరు సక్రమంగా రాలేదని కౌన్సిలర్ లక్ష్మీ భార్గవి కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ఇందుకు స్పందించిన కమిషనర్ నీటి సరఫరా మోటర్ మరమ్మత్తులు చేయించారు . పట్టణములో నీటి సరఫరా కు అంతరాయం కలగ కుండా చూస్తామన్నారు.ప్రజలు కూడా ఈ వేసవి నందు నీటిని వృధా చేయకుండా పురపాలక సంఘానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ డి ఇ చిదానంద రెడ్డి పాల్గొన్నారు.

# సైదాపురం విందు కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు

ప్రజాభూమి, పులివెందుల (తొండూరు)



పులివెందుల నియోజకవర్గం తొండూరు మండలం సైదాపురం గ్రామంలో దేవిరెడ్డి మురళీమోహన్ రెడ్డి మంగళవారం ఏర్పాటు చేసిన విందు కార్యక్రమం లో పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జి మూలం రెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి పులివెందుల మండల అధ్యక్షులు తుమ్మలూరు అనిల్ కుమార్ రెడ్డిలు పాల్గొ న్నారు. ఉగాది పార్న సందర్భంగా ఈ విందు కార్యక్రమాన్ని మురళీమోహన్ రెడ్డి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సైదాపురం గ్రామం తో పాటు తొండూరు మండలం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్థితిగతులపై కార్యక్రమంలో వారు చర్చించారు.

# సాగునీటి సమస్యను పరిష్కరించండి

ప్రజాభూమి, వేంపల్లె



వేసవి కాలం ప్రారంభంలోనే వేంపల్లి మండలంలో తాగునీరు, సాగునీరు సమస్యలు తలెత్తాయి. స్థానిక పట్టణంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని కడప జిల్లా టిడిపి కార్యదర్శి సింగారెడ్డి జయరామి రెడ్డి దృష్టికి రాగా ఆయన తన సొంత నిధులతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశారు. ఈ విషయాన్ని పులివెందుల నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ బీటెక్ రవి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన బోర్లు వేయించి తాగునీటి సమస్య లేకుండా పరిష్కారానికి కృషి చేశారు. అలాగే చింతలమడుగుపల్లె, ముచ్చుకోన తదితర ప్రాంతాలకు చెందిన రైతులు సాగునీటి సమస్య నెలకొందని జయరామిరెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. కొన్ని బోర్లలో నీటి మట్టం తగ్గగా, మరికొన్ని బోర్లు ఎండిపోయాయని రైతులు తెలిపారు. పొలాల్లో కొత్త బోర్లు వేసినప్పటికి నీరు పడకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బులు చెల్లించి ట్యాంకర్ల ద్వారా నీటిని తోలుకుంటూ తమ పంటలను కాపాడుకుంటున్నామని తెలిపారు. గిడ్డంగివారిపల్లె పంప్ హౌస్ ద్వారా ముచ్చుకోన చెరువు కు నీరు వస్తే బోర్లలో నీటి శాతం పెరుగుతుందని రైతులు తెలిపారు. ఈ విషయాన్ని పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి, తుంగభద్ర ప్రాజెక్టు హై లెవల్ కెనాల్ చైర్మన్ మారెడ్డి జోగిరెడ్డి , వేంపల్లి మండల పరిశీలకుడు రఘునాథరెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు జయరామిరెడ్డి తెలిపారు. త్వరలో సమస్యను పరిష్కరిస్తామని వారు తెలిపినట్లు జయరామిరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు చెన్నక్రిష్ణారెడ్డి, బాలుడు, నారాయణ స్వామి, ఆదిత్యా రెడ్డి, ఆంజనేయులు, రమేష్ రెడ్డి, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహా ధర్నా జయప్రదం చేయాలి

## - మిగతా అధ్యాపకుల మాదిరిగా జీఓ 110 ని అమలు చేయాలి

## - గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుస్సేన్




ప్రజాభూమి, వేంపల్లె

ఈనెల 7,8 వ తేదీల్లో చేపట్టబోయే మహా ధర్నా ని జయప్రదం చేయాలని గెస్ట్ ఫ్యాకల్టీ అసోసియేషన్ అధ్యక్షుడు నజీర్ హుస్సేన్ పిలుపునిచ్చారు. మంగళవారం ఇడుపులపాయలోని ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో సంబంధిత పోస్టర్లు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ సమస్యలపై దృష్టి సారించి వెంటనే వీటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. 2017 గెస్ట్ ఫ్యాకల్టీకీ ఏ విధమైన హెూదాతో పాటు మార్పు జరిగిందో.. అదే విధంగా తమ గెస్ట్ ఫ్యాకల్టీ నుంచి అసిస్టెంట్ లేదా లెక్చరర్ గా మార్పు చేయాలన్నారు. అలాగే 2018 నుంచి సర్వీస్ కల్పించాలని, మిగతా అధ్యాపకుల మాదిరిగానే తమకు జీఓ 110 వర్తించేలా అమలు చేయాలని కోరారు. అందుకు సంబంధించి ఆర్జియూకేటీ పరిధిలోని అన్ని ట్రిపుల్ ఐటీల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు గెస్ట్ ఫ్యాకల్టీ లు రెండు రోజుల పాటు జరిగే మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని, తమ సమస్యల పట్ల ఆర్జియూకేటీ యాజమాన్యం, ప్రభుత్వం స్పందించి వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాధర్నా నూజివీడు ట్రిపుల్ ఐటీ ప్రధాన ద్వారం వద్ద చేపట్టడం జరుగుతుందన్నారు.

# మట్టి తరలిస్తున్న 4 ట్రాక్టర్లను పట్టుకున్న మైనింగ్ అధికారులు

ప్రజాభూమి, గండేపల్లి

మైనింగ్ బిల్లులు లేకుండా మట్టి తోలుతున్న నాలుగు మట్టి ట్రాక్టర్లను పట్టుకున్నట్లు మైనింగ్ అధికారి పవన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పవన్ రెడ్డి మాట్లాడుతూ గండేపల్లి లో మైనింగ్ బిల్లులు లేకుండా మట్టి తోలుతున్న నాలుగు ట్రాక్టర్లను గుర్తించి పట్టుకున్నామన్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ సుమారు 316 రూపాయలు మైనింగ్ బిల్లు చెల్లించకుండా తోలడంతో ఈ ట్రాక్టర్లను పట్టుకున్నామనీ, పట్టుకున్న ట్రాక్టర్లను పోలీసులకు అప్పగిస్తామని మైనింగ్ అధికారి పవన్ రెడ్డి తెలిపారు. ఈ విషయమై ఎస్సై శివ నాగు బాబుని వివరణ కోరగా ఏ మైనింగ్ అధికారి ట్రాక్టర్లను అప్పగించ లేదన్నారు.

# ఫ్యాప్టో నిరసనను జయప్రదం చేయండి

## -ఎస్టీయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:




ఉద్యోగ,ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య(ఫ్యాప్టో) ఆధ్వర్యంలో కలెక్టరేట్ల దగ్గర చేపట్టిన నిరసనను జయప్రదం చేయాలని ఎస్టీయు రాష్ట్ర ప్రధానకార్యదర్శి మల్లు రఘునాథరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్ నందు రీజనల్ కన్వీనర్ వి.వి.క్రిష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న రఘునాథరెడ్డి మాట్లాడుతూ సిపియస్,జిపియస్,యుపియస్ లను రద్దుచేసి ఓపియస్ అమలు చేసే విషయంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల వైఖరి సరిగా లేదని విమర్శించారు. ఓపియస్ అమలు తప్ప ఎటువంటి ప్రత్యామ్నాయాన్ని అంగీకరించబోమన్నారు. పన్నెండవ పీఆర్సీ గడువు సమీపించి రెండు సంవత్సరాలు కావస్తున్నందున వెంటనే పీఆర్సీ కమిటీని నియమించి,30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలన్నారు. అదేవిధంగా 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు ఓపియస్ అమలు చేసే విషయంలో తాత్సారం చేయడం సరికాదన్నారు.వెంటనే వీరికి ఓపియస్ అమలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు.పదకొండవ పీఆర్సీ బకాయిలతో పాటు,డిఎ అరియర్స్,పెండింగులో ఉన్న సరెండర్ లీవ్ బిల్లులను చెల్లించాలన్నారు. జిల్లా యూనిట్ గా కారుణ్య నియామకాలను కలెక్టర్ పూల్ ద్వారా త్వరితగతిన చేపట్టాలన్నారు.ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలయ్యేలా 72,73,74 జివోలను అమలయ్యేలా చర్యలు చేపట్టాల న్నారు.హైస్కూల్ ప్లస్ లను కొనసాగించాలన్నారు. తెలుగు,ఇంగ్లీషు మీడియంలను సమాంతరంగా కొనసాగించాలన్నారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ కడప కలెక్టర్ కార్యాలయం ఎదుట జరిగే నిరసన ప్రదర్శనకు ఉపాధ్యాయులు పెద్దఎత్తున తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు రాష్ట్రఅదనపు ప్రధానకార్యదర్శి పి.రమణారెడ్డి,రాష్ట్ర సిపియస్ కమిటీ కన్వీనర్ యు.సుబ్రమణ్యం, రాష్ట్రకౌన్సిలర్ చంద్రహాసరెడ్డి, సీనియర్ నాయకులు సుకుమార్, బాలరాజు, కస్తూరి శ్రీనివాసులు జిల్లా కార్యవర్గసభ్యులు శ్రీనివాసులు,ఆనంద్ మండలబాధ్యులు పుల్లయ్య, సిద్దారెడ్డి జయరామిరెడ్డి, బి.శ్రీనివాసులు,పీర్ భాష,గురయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఒంటిమిట్ట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి: రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమరా వెంకట నరసయ్య.

ప్రజా భూమి ఒంటిమిట్ట:

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో కడప జిల్లాలో పది మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించిన అధికారులు, ఒంటిమిట్ట మండలాన్ని చేర్చక పోవడం పట్ల మండలంలోని రైతాంగం తీవ్ర ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. గడచిన నాలుగు సంవత్సరాలుగా ఒంటిమిట్ట మండలంలో తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితులు కొనసాగుతున్నాయని, గత వైఎస్ఆర్ ప్రభుత్వం హయాంలో పాలకుల నిర్లక్ష్యం కారణంగా ఒంటిమిట్ట చెరువుకు నీరు నింపకపోవడంతో బోరు బావుల్లోని నీరు 500 అడుగులకు అడుగంటి పోయింది.ఫలితంగా రైతులు పంట పొలాలు సాగు చేయాలంటే అరకొరగా వచ్చే నీరుతో పంట లు పూర్తిస్థాయిలో పండించే అవకాశం లేక పంట దిగుబడి లు తగ్గిపోయాయి. సోమశిల బ్యాక్ వాటర్ ఉన్న కూడా చెరువు కు నీరు అందించే పంపింగ్ స్కీం పైప్ లైన్ తరచుగా పగిలి పోతూ ఉండటం వలన ఈ ఏడాది కూడా చెరువులో రెండు నెలలు నీరు కూడా నింప లేకపోయారు. ఫలితంగా సాగుబడి చేసిన అరటి ,బొప్పాయి పంటలు చేతికి అందకపోవచ్చునని రైతు లు ఆందోళనలో పడ్డారు. వ్యవసాయ రెవెన్యూ అధికారులు సరియైన నివేదికలు అందజేయకపోవడంతో ఒంటిమిట్ట మండలం కరువు మండలం గా అధికారులు ప్రకటించలేదని రైతులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. రైతులు నుంచి వస్తున్న వ్యతిరేకతను జిల్లా కలెక్టర్ గారు గమనించి ప్రస్తుతం ఉన్న పరిస్థితులను అంచనా వేసి నివేదికలు పంపించాలని కలెక్టర్ ఒంటిమిట్ట మండల అధికారుల కు తగిన ఆదేశాలు జారీ చేయాలని, ఒంటిమిట్ట మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని మండల తెలుగుదేశం పార్టీ పక్షాన అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాను. జిల్లాలో ప్రకటించిన పది మండలాల్లో ఒంటిమిట్ట మండలాన్ని కూడా 11 వ మండలంగా చేర్చి రైతాంగాన్ని ఆదుకోవాలని సవినయంగా కోరుకున్నారు.

# పోలీసులు పచ్చచొక్కాలు తొడుక్కున్నారు- తెలుగుదేశంకు ప్రైవేటు ఏజెన్సీగా పనిచేస్తున్నారు

- వైయస్ఆర్సీపీ కార్పొరేటర్లను పోలీసులే బెదిరించారు
- అర్ధరాత్రి ఇంటికి వెళ్ళి మహిళలను భయపెట్టారు
- పార్టీ మారి టీడీపీలో చేరాలంటూ ఒత్తిళ్ళు తెస్తున్నారు
- దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం
- 19న విశాఖ మేయర్‌పై అవిశ్వాసంలో గెలవాలని అడ్డతోవలు
- వైయస్ఆర్సీపీ ఈ కుట్రలను తిప్పికొడుతుంది

: మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్

ప్రజాభూమి ప్రతినిధి,విశాఖపట్నం:

విశాఖపట్నం మేయర్ పదవిని అడ్డదోవలో దక్కించుకునేందుకు కూటమి పార్టీలు చేస్తున్న కుట్రలకు పోలీసులు పావులుగా మారుతున్నారని మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ మండిపడ్డారు. విశాఖ మేయర్‌పై అవిశ్వాస తీర్మానం సందర్భంగా పోలీసులతో వైయస్ఆర్సీపీ కార్పోరేటర్లను ప్రలోభపెట్టడం, భయపెట్టడానికి తెలుగుదేశం నేతలు చేస్తున్న ప్రయత్నాలపై వైయస్ఆర్సీపీ ప్రతినిధి బృందం జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేసింది. అనంతరం కలెక్టరేట్ బయట గుడివాడ అమర్నాథ్ మీడియాతో మాట్లాడుతూ పోలీస్ అధికారులు పచ్చచొక్కాలు వేసుకున్నట్లుగా రాజకీయ ప్రయోజనాల కోసం చట్టాలను అతిక్రమించి పనిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ఆర్సీపీ కార్పోరేటర్ల ఇళ్ళకు అర్ధరాత్రి సమయాల్లో వెళ్ళి మహిళలను బెదిరించడం దారుణమని అన్నారు. ఇంకా ఆయనేమన్నారంటే..

అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎటువంటి అరాచకాలకైనా పాల్పడవచ్చుననే ధీమాతో కూటమి నేతలు ఉన్నారు. వైయస్ఆర్సీపీ మేయర్‌పై తెలుగుదేశం పార్టీకి మూడింట రెండొంతుల మెజార్టీ లేకపోయినప్పటికీ అవిశ్వాస తీర్మానం పెట్టారు. వైయస్ఆర్సీపీ నుంచి గెలిచిన కొందరిని ప్రలోభపెట్టి తమవైపు తిప్పుకున్నారు. ఎన్ని చేసినప్పటికీ వైయస్ఆర్సీపీకి చాలా స్పష్టమైన మెజారిటీ ఉంది. అయినా కూడా ఏదో ఒకటి చేసి మేయర్ పదవిని చేజిక్కించుకోవాలనే కుట్రతో కూటమి పార్టీలు పనిచేస్తున్నాయి. ఈనెల 19న అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు నోటీసులు జారీ చేశారు. వైయస్ఆర్సీపీ కార్పోరేటర్లను బెదిరిస్తున్నారు. నిన్న ఒక కార్పోరేటర్ ఇంటికి రాత్రి సమయంలో పోలీసులను పంపి, వారి కుటుంబసభ్యులను బెదిరించారు. మహిళలను పోలీస్‌స్టేషన్‌కు రావాలని ఒత్తిడి చేశారు. పోలీసులు చట్టాలను కాపాడటానికి ఉన్నారా? తెలుగుదేశం పార్టీ కోసం పనిచేసేందుకు ఉన్నారా? ఖాకీ దుస్తులు తీసేసి, పచ్చచొక్కాలతో తెలుగుదేశం పార్టీకి సెక్యూరిటీ ఏజెన్సీగా పనిచేస్తున్నారా? దీనిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశాం.

– సత్తా ఉంటే అవిశ్వాసంలో బలం నిరూపించుకోవాలి

అవిశ్వాస తీర్మానంలో తెలుగుదేశం తమ బలం ఏమిటో నిరూపించుకోవాలి. భయపెట్టి, పోలీసులతో బెదిరింపులకు గురి చేసి పదవులను దక్కించుకోవాలని అనుకుంటున్నారు. ఎల్లకాలం పరిస్థితులు ఇలాగే ఉంటాయని అనుకోవద్దు. రాజకీయాల్లో మార్పు సహజం. అధికార యంత్రాంగం పనిచేయాల్సింది రాజకీయ పార్టీల కోసం కాదు. అంబేద్కర్ రాజ్యాంగం పరిధిలో పనిచేస్తారా? లేక లోకేష్ రెడ్‌బుక్ రాజ్యాంగం కోసం పనిచేస్తున్నారా?

– విలువైన భూములను ప్రైవేటుపరం

విశాఖలోని విలువైన పదిహేను వందల కోట్ల రూపాయల భూములను లులూ సంస్థకు ఏకంగా తొంబై తొమ్మిది సంవత్సరాలకు నామమాత్రపు లీజుకే కట్టబెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఇదేనా సంపద సృష్టి అంటే? ప్రభుత్వ భూములను ప్రైవేటు వ్యక్తులకు దారాదత్తం చేయడంలో మీకున్న ప్రయోజనాలు ఏమిటీ? ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, పీ4 అంటూ డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని అమర్నాద్ అన్నారు .

# నగరంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఏర్పాటు చేయాలి :

## కాంగ్రెస్ పార్టీ నేత ఎన్.డి. విజయ జ్యోతి

ప్రజాభూమి ప్రతినిధి కడప



కడప నగరంలో సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ కడప జిల్లా అధ్యక్షురాలు ఎన్.డి. విజయ జ్యోతి డిమాండ్ చేశారు. సోమవారం ఆమె మీడియాతో మాట్లాడారు. నగరంలోని మురికివాడలు, మారుమూలలనున్న శివారు ప్రాంతాలకు సరఫరా చేస్తున్న నీటి నమూనాలను ప్రయోగశాల ద్వారా పరీక్షించాలి అన్నారు. రాయలసీమ జిల్లాలోని అన్ని ప్రధాన నగరపాలక సంస్థల్లో స్థానిక అవసరాలకు సరిపడా నీటిని నిలువ చేసుకోవడానికి సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు ఉన్నాయి. కడప నగరపాలక సంస్థలో మాత్రం నీటిని నిలువ చేసుకునే జలాశయాలు లేవు అని అన్నారు. పెన్నా నదిలో మోటార్లు బిగించి బండి కనుమ వాటర్ గండి వద్ద క్లోరిన్ కలిపి నేరుగా వివిధ దశల్లో నగరంలోని పలు ఓవర్ హెడ్ ట్యాంకులకు నీటిని పంపిణీ చేస్తున్నారు అన్నారు. ఓవర్ హెడ్ ట్యాంకుల నుంచి ఇళ్లకు నీటిని చేర్చే డిస్ట్రిబ్యూటరీ పైప్ లైన్లు నాగరాజు పేట, మోచంపేట, బెల్లంమండి, అగాడి తదితర ప్రాంతాల్లో మురుగు కాలువల్లో ఉన్నాయి అని తెలిపారు. త్రాగునీరు సరఫరా విధానంలో ఇబ్బందులు గమనించిన నగర ప్రజలు 90 శాతం మంది ప్రజలు తాగటానికి డబ్బా నీటిని కొనుగోలు చేస్తున్నారు అన్నారు. ప్రస్తుతం నగరపాలక సంస్థ శుద్ధ మంచినీటి ప్రయోగశాల చేస్తున్న పరీక్షలతోపాటు నీటిలో మలిన కణాల అంచనా పరీక్ష, నీటిలో ఉన్న ఖనిజాలు లవణాలు పరిమాణాన్ని కొలవడానికి చేసే పరీక్ష, నీటిలో క్లోరిన్ స్థాయిలను తనిఖీ చేయడానికి చేసే పరీక్ష, నీటిలో ఉన్న హానికరమైన బ్యాక్టీరియాలను గుర్తించడం చేసే పరీక్షలు చేసి ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించాలని, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకు తక్షణ నిర్మించాలని విజయ జ్యోతి డిమాండ్ చేశారు.

# పోక్సో కేసు నమోదు చేయాలి: ఎస్ఎఫ్ఐజిల్లా కార్యదర్శి వీరపోగు రవి

ప్రజాభూమి క్రడప అర్బన్

బద్వేల్‌లో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడిన కామాంధ ఉపాధ్యాయుడు అన్వర్‌పై పోక్సో యాక్ట్ కేసు నమోదు, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి డిమాండ్ చేశారు. సోమవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేలు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో పనిచేస్తున్న కీచక ఉపాధ్యాయుడు అన్వర్ అదే పాఠశాలలో చదువుతున్న 4వ తరగతి విద్యార్థినిపై అత్యాచారం చేయడం దారుణమని తెలిపారు. విద్యను బోధించాల్సిన ఉపాధ్యాయుడు విద్యార్థినిపై అత్యాచారానికి పాల్పడడం బాధాకరమని చెప్పారు. దుర్మార్గానికి పాల్పడిన అన్వర్‌పై పొక్సో యాక్ట్ కేసు చేయాలని పేర్కొన్నారు. సంఘటనపై విద్యాశాఖ అధికారులు విచారణ చేసి పాఠశాల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని, పాఠశాల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో ఎస్ఎఫ్ఐ నగర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు, నాయకులు ఉదరు పాల్గొన్నారు.



## ఎన్టీఆర్ భరోసా పింఛన్ల కార్యక్రమంలో పాల్గొన్న జనసేన జిల్లా సెక్రెటరీ తిరుమల శెట్టి వీరయ్య

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం. ఏప్రిల్ ఒకటవ తేదీ ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకమును ఏపీ సీఎం మరియు డిప్యూటీ సీఎం అయినా. శ్రీయుతులు. గౌరవనీయులైన నారా చంద్రబాబునాయుడు మరియు గౌరవనీయులైన కొణిదెల పవన్ కళ్యాణ్ గఆధ్వర్యంలో మార్కాపురం నియోజకవర్గ తెలుగుదేశం ఎమ్మెల్యే గారు గౌరవనీయులైన శ్రీ కందుల నారాయణరెడ్డి మరియు మార్కాపురం జనసేన పార్టీ ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్ పరివేక్షణలో మార్కాపురం టౌన్ లోని పలు బ్లాకులలో సచివాలయ సిబ్బంది ద్వారా పింఛన్ నగదు పంపిణీ చేయూ సందర్భంగా జనసేన పార్టీ ప్రకాశం జిల్లా సెక్రెటరీ తిరుమల శెట్టి వీరయ్య పాల్గొనినారు మరియు చౌక దుకాణం డీలర్లు కూడా ఈరోజు ఉదయాన్నే ఏడు గంటలకు. ఇంటింటికిపంపించేసినారు ఈ గొప్ప సదుపాయాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేయటం ప్రజలందరికీ సంతోషకరమని తిరుమల శెట్టి వీరయ్య ప్రకటనలు తెలిపినారు

## ఎమ్మెల్సీ గా ఎన్నికైన సోము వీర్రాజుకు డాక్టర్ ఏలూరి శుభాకాంక్షలు.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఇటీవల ఎమ్మెల్సీగా ఎన్నికైన బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు నేడు ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా ఆయనకు బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు.. ఈ మేరకు మంగళవారం ప్రెస్ నోట్ విడుదల చేశారు.. అందులో ఇలా పేర్కొన్నారు.. బుధవారం ఉదయం శాసన మండలి సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేయబోతున్న బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు పెద్దలు శ్రీ సోమ వీర్రాజుకు హృదయపూర్వక శుభాకాంక్షలు.. వారు చేపట్టబోయే ఈ పదవి ద్వారా ప్రజలకు మంచి జరగాలని.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సత్సంబంధాలు మరింత బలోపేతం కావాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. అంతేకాదు పెద్దల సభలో ప్రజాసమస్యల పరిష్కారం కొరకు సోము వీర్రాజు అనుభవం తోడవుతుందని అన్నారు. గతంలో ఎమ్మెల్సీగా పనిచేసిన ఆయన ఎన్నో ప్రజోపకార కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారని తెలిపారు. వీర్రాజు గారిలాంటి సౌమ్యులు పెద్దల సభలో ఉండటం ఒక గౌరవమన్నారు.. మండలిలో అర్థవంతమైన చర్చ జరిగి వారి ద్వారా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు రావాలని కోరుకుంటున్నట్టు ఏలూరి రామచంద్రారెడ్డి ప్రకటనలో తెలిపారు.

## ఐసి డి ఎస్ కార్యాలయాన్ని సందర్శించిన బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భారతీయ జనతా పార్టీ మార్కాపురం అసెంబ్లీ నాయకులు, ఐసిడిఎస్ శాఖ కార్యాలయాన్ని సందర్శించి అనంతరం .సమగ్ర శిశు అభివృద్ధి అధికారితోమాట్లాడడం .జరిగింది ,అక్కడ శిశు సంక్షేమశాఖఅసిస్టెంటు రాజు తో కొన్ని అంగన్వాడి సెంటర్ నిర్మాణపైమాట్లాడడం జరిగింది. అంగన్వాడీ సెంటర్లు ఎన్ని ఉన్నాయి,అలాగే. అంగన్వాడి,టీచర్లు కొరత ఏమైనా ఉన్నాయా , అలాగే ఆయమ్మలు సరిపడ ఉన్నారా అదేవిధంగా గర్భిణీ స్త్రీలకు పోషక ఆహారం అందుతున్నాయా అదేవిధంగా అంగన్వాడీ ,పిల్లలకు చదువు చెప్పేబిల్డింగ్స్ డ్యామేజీ లేకుండా బాగున్నా యా, అనే విషయాల మీద అసిస్టెంట్ రాజు తో సుదీర్ఘంగా మాట్లాడటం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ఏ లోటు రాకుండా ,అంగన్వాడి సెంటర్లు కానివ్వండి, కొన్ని హాస్టల్స్ కానివ్వండి కొన్ని ,పబ్లిక్ ఫోర్స్, కానివ్వండి ఎన్డీఏ టీంలో, మిత్రపక్షమైన భారతీయ జనతా పార్టీ ఇవన్నీ పర్యవేక్షించడం జరుగుతుందిరాబోయే రోజులలో ప్రతిపక్షంలో ఉన్న పార్టీ నాయకులు కానీ అదేవిధంగా, ఎవరైనా ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ను విమర్శించే స్థాయికి రాకూడదు అని ఆశిస్తున్నాజ . పిల్లల విషయంలో,సదుపాయాలు,తక్కువ ఉన్న మార్కాపురం అసెంబ్లీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి దృష్టికి, తెలియపరుస్తాము, పరిపాలన సౌలభ్యం బాగుంటుందని,అసిస్టెంట్ రాజు తో ,చెప్పడం జరిగింది. కార్యక్రమంలో జాతీయ కౌన్సిలింగ్ మెంబర్ శాసనాల సరోజిని, జిల్లా కిషన్ మోర్చా అధ్యక్షులు బొంతల కృష్ణ అలాగే జిల్లా సెక్రెటరీ మొర్రిబోయిన చిన్నయ్య , అలాగే జిల్లా,మహిళా మూర్చ సెక్రెటరీ మద్దెల,లక్ష్మీదేవి . శ్రీధర్ , బైసాని నాగేశ్వరరావు , సీనియర్ నాయకులు కామేశ్వరరావు పాల్గొన్నారు.

## వాసవి విజన్ క్లబ్ ఆధ్వర్యంలో ఉగాది పంచాంగ శ్రవణం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం వాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానం, నందు విశ్వావసు నామ సంవత్సర ఉగాది సంబరములు జరుపుకోవడం జరిగినది, క్లబ్ వారుశ్రీ వాసవి అమ్మవారి పూజారి సుబ్బయ్య పంతులు చే పంచాంగ శ్రవణం గావించి, ఉగాది నుండి ఉగాది వరకు కలిగిన క్యాలెండర్ ను ఆవిష్కరించి పంపిణీ చేయడము జరిగినది, తదుపరి అల్పాహార విందు ఏర్పాటు చేయడమైనది, ఈ కార్యక్రమానికి ఐ ఇ సి. ఆఫీసర్స్ గోళ్ళ వరలక్ష్మి గ, సూరే ఉమాదేవి దేసు వెంకట ప్రసాద్ గవర్నర్ గోల్డెన్ స్టార్ కెసి సి ఎఫ్. గంగిశెట్టి కిరణ్ , ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోర్డినేటర్: పోలేపల్లి వెంకట లక్ష్మీనారాయణ రీజియన్ చైర్ పర్సన్: నారాయణం వెంకటేశ్వర్లు, క్లబ్ ప్రెసిడెంట్: లింగం పూర్ణచంద్రరావు, ట్రెజరర్ దారా సుబ్బారావు, ఫౌండర్ వెలుగూరి వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్స్ సీనియర్ నాయకురాలు నారాయణం లావణ్య, మాజీ ప్రెసిడెంట్: గుర్రం రామారావు మరియు క్లబ్ సభ్యులు,కొంత మంది వాసవి యన్లు హాజరై ఈ కార్యక్రమమును జయప్రదం చేయడం జరిగినది.

## ఏపీ బీసీ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్స్ జేఏసీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహణ

ప్రజాభూమి బేస్తవారీపేట.



ఆంధ్రప్రదేశ్ బీసీ ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్స్ జేఏసీ బృందం మంగళవారం న పర్యటించారు. ఆంధ్రప్రదేశ్ బీసీ ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్స్ జేఏసీ చైర్మన్ మాదాసు రంగనాయకులు, డిప్యూటీ జనరల్ సెక్రటరీ. దేవలూటి శంకర్,బేస్తవారి పేట లోని వివిధ ఉద్యోగ, ఉపాధ్యాయులతో సభ్యత్వ నమోదు కార్యక్రమం చాలా అట్టహాసంగా జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నయ్య, నిర్మల్, సుబ్రహ్మణ్యం ,శ్రీనివాస్,ాజేష్,శివశంకర్,మధుబాబు,నాగమల్లి వరప్రసాద్, హరి, మురళీమోహన్, భాస్కర్,రామచంద్ర,ఉపాధ్యాయులు పాల్గొన్నారు...

## చంద్రగిరిశ్రీకోదండరామస్వామిఆలయంలోఘనంగాకోయిల్ఆళ్వార్ తిరుమంజనం..!

ప్రజాభూమి, చంద్రగిరి:

చంద్రగిరిశ్రీకోదండరామస్వామి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఏప్రిల్ 6 నుండి 14వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరుగనున్న నేపథ్యంలో కోయిల్ఆళ్వార్ తిరుమంజనంనిర్వహించడంఆనవాయితీ. ఉదయం 9 నుండి 10 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరిగింది. ఇందులో భాగంగా గర్భాలయం, శ్రీ ఆంజనేయస్వామి, శ్రీగరుత్మంతుని సన్నిధి, ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేశారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటాప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను దర్శనానికి అనుమతిం చారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో దేవేంద్రబాబు, టెంపుల్ ఇన్స్పెక్టర్ హరి బాబు, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.



**ఏప్రిల్ 6న ధ్వజారోహణం :** ఏప్రిల్ 6వ తేదీ ఉదయం 8 నుండి 9 గంటల మధ్య ధ్వజారోహణంనిర్వహిస్తారు. ఏప్రిల్ 10వ తేదీ సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు హనుమంత వాహనంపై స్వామివారు విహరించి భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఏప్రిల్ 11వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటల వరకు శ్రీ సీతా లక్ష్మణ సమేత శ్రీ కోదండ రామస్వామివారికి స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. ఏప్రిల్ 12వ తేదీ ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీ సీతారాముల కల్యాణోత్సవం,సాయంత్రం 6 నుండి రాత్రి 7.30 గంటల వరకు గరుడ వాహనంపై స్వామివారు ఉరేగుతూ భక్తులను కటాక్షించనున్నారు. రూ. 750/- చెల్లించి గృహస్తులు(ఇద్దరు) కల్యాణోత్సవంలో పాల్గొనవచ్చు. ఏప్రిల్ 14వ తేదీ ఉదయం 9 నుండి 10 గంటల వరకు స్వామి, అమ్మవార్ల ఉత్సర్లకు, చక్రత్తాళ్వార్‌కు వసంతోత్సవం నిర్వహించనున్నారు. తరువాత ఉదయం 10 నుండి 10.30 గంటల వరకు చక్రస్నానం వైభవంగా నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు ధ్వజావరోహణముతో బ్రహ్మోత్సవాలుముగుస్తాయి. ఏప్రిల్ 15వ తేదీ ఉదయం 10.30 నుండి రాత్రి 11.30 గంటల వరకు శ్రీ రామపట్టభిషేకం వైభవంగా నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి రోజు సాయంత్రం 6.30 నుండి రాత్రి 7.30 గంటల వరకు ఊంజల సేవ జరుగనుంది.



## భూపతి రెడ్డి పై గుర్తుతెలియని వ్యక్తులు దాడి-రేకల చేను గ్రామంలో ఉద్రిక్తత

ప్రజా భూమి,రామచంద్రాపురం

రామచంద్రపురం మండలంలోని రేఖలచెరువు గ్రామానికి చెందిన భూపతి రెడ్డి పై సోమవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు దాడికి పాల్పడ్డారు. పోలీసుల వివరాల మేరకు రేకలు చేను గ్రామంలోని శ్రీ వినాయక స్వామి ఆలయం వద్ద భక్తులు భజనలు చేస్తుండగా అదే గ్రామానికి చెందిన వి .లీలా ప్రకాశ్ రెడ్డి ఆలయం వద్దకు చేరుకొని మైక్ సెట్ సౌండ్ తగ్గించాలని కోరారు . ఈ క్రమంలో భక్తులకు లీలా ప్రకాశ్ రెడ్డి కి మధ్య వాదోపవాదాలను, ఆయన మైకును లాగుకొని వెళ్లిన సంఘటనలను భూపతి రెడ్డి తన మొబైల్ ఫోన్లు చిత్రీకరించి అదే గ్రామానికి చెందిన రాజశేఖర్ రెడ్డికిపంపించాడు. రాజశేఖర్ రెడ్డి ఈ విషయాన్ని సోషల్



మీడియాలో పోస్ట్ చేశారు. ఈ విషయంపై సోమవారం లీలా ప్రకాశ్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇది ఇలా ఉండగా సోమవారం రాత్రి భూపతిరెడ్డి తన ఇంటి వద్ద నిద్రిస్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు కత్తితో గొంతు, పొట్టపై దాడి చేసిన సమయంలో భూపతి రెడ్డి గట్టిగా కేకలు వేయడంతో స్థానికులు 108 అంబులెన్స్‌లో రుయా ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న ట్రైన్ని ఐపీఎస్ హేమంత్ ,డి.ఎస్.పి ప్రసాద్ , సీఐ సుబ్బ రామిరెడ్డి, ఎస్సై రవీంద్రనాథ్, సంఘటన స్థలాన్ని పరిశీలించి కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. రేఖలచేనులో పోలీస్ ఫిట్టింగ్ సోమవారం రాత్రి భూపతి రెడ్డి పైన దాడి ఘటన నేపథ్యంలో గ్రామంలో ఎటువంటి సంఘటనలు చోటు చేసుకోకుండా ముందు జాగ్రత్త చర్యగా ఎస్పీఎఫ్ బలగాలతో పోలీస్ పికిటింగ్ ఏర్పాటు చేశారు గ్రామంలో ఘర్షణలకు పాల్పడితే కట్టిన చర్యలు తప్పవని హెచ్చరించారు

## వృద్ధులకు వికలాంగులకు పెన్షన్ పంపిణీ చేసిన కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్

ప్రజా భూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలో 33 వ వార్డు నందు మంగళవారం మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి ఆదేశాల మేరకు సచివాలయం సిబ్బంది తో పెన్షన్ పంపిణీ చేయడం ఈ సందర్భంగా నాలికొండయ్య యాదవ్ మాట్లాడుతూ...సీఎం చంద్రబాబు సారథ్యంలోని ఎన్డీఏ కూటమి సంక్షేమానికి పెద్దపీట వేసింది. అధికారం చేపట్టిన 7 నెలల్లోనే అసంఖ్యాకమైన సంక్షేమ కార్యక్రమాలతో ముందడుగు వేస్తోంది. వృద్ధాప్య పెన్షన్ ను రూ 3 వేల నుంచి రూ 4వేలకు పెంచింది. దివ్యాంగుల పెన్షన్ ను రెట్టింపు చేసి రూ 6 వేలు చెల్లిస్తోంది. దీపం - 2 పథకం ద్వారా ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్లను ఉచితంగా ఇస్తోంది. మెగా డీఎస్సీ ని ప్రకటించి నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపింది. గీత కార్మికులకు 10% మద్యం షాపులను కేటాయించింది. అర్చకుల వేతనాన్ని రూ 10 వేల నుంచి రూ 15 వేలకు పెంచింది. దేవాలయాల్లో ధూప దీప నైవేద్యాలకు రూ 5 వేల నుంచి రూ 10 వేలకు పెంచింది. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ని రద్దు చేసింది. ఉచిత ఇసుక పాలసీని అమలు చేస్తోంది. డ్వాక్రాకు వడ్డీ లేని రుణాల పరిమితిని రూ 10 లక్షల కు పెంచింది. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని ప్రవేశపెట్టింది. రూ 5 లకే భోజనాన్ని అందిస్తూ అన్నా క్యాంటీన్లను నిర్వహిస్తోంది. ఇలా అసంఖ్యాకమైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల ప్రశంసలు పొందుతోంది ఎన్డీఏ ప్రభుత్వం.

## ఎస్సీ ఎస్టీ కాలనీలను సందర్శించిన బిజెపి నాయకులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పూల సుబ్బయ్య కాలనీ ఏరియా ఎస్టీ జంగాల కాలనీ సందర్శించిన బిజెపి నాయకులు బిజెపి మహిళా నాయకులు జి అల్లూరమ్మ అంబడిపూడి నారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీవాసులతో అసెంబ్లీ ఇన్చార్జి పివి కృష్ణారావు వారి సమస్యలను తెలుసుకొని ఎస్ టి లకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాలను వివరించి మీ సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని ఎల్లవేళలా మా బిజెపి నాయకులు అందుబాటులో ఉంటారని దేశ అత్యున్నత రాష్ట్రపతిపదవి ఎస్టీలకు కేటాయించి ఎన్డీఏ పెద్దలుచరిత్ర సృష్టించారని తెలిపారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పొదర్తి ఆంజనేయులు పట్టణ ప్రధాన కార్యదర్శి మర్రిపూడి రామకృష్ణ గురుమూర్తి డి కాసిం అల్లూరయ్య పాల్గొన్నారు



## కిక్ బాక్సింగ్ లో నన్నయకు కాంస్య పతకం

ప్రజాభూమి, రాజమహేంద్రవరం,

ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ కిక్ బాక్సింగ్ పురుషుల ఛాంపియన్‌షిప్‌లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ విద్యార్థి బెజవాడ మోహన్ రాజ్ కాంస్య పతకం సాధించాలని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ అభినందించారు. యూనివర్సిటీలో జరిగిన ఉగాది పురస్కారాల్లో మోహన్ రాజుకు పతకాన్ని ప్రదానం చేసి, సన్మానించి అభినందించారు. దీనికి సంబంధించిన వివరాలను ఆమె తెలియజేస్తూ ఉత్తరప్రదేశ్‌లోని స్వామి వివేకానంద సుభార్తి విశ్వవిద్యాలయంలో జరిగిన ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ కిక్ బాక్సింగ్ పురుషుల ఛాంపియన్‌షిప్‌లో ఆదికవి నన్నయ యూనివర్సిటీ అనుబంధంగా రాజోలు ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ కు చెందిన బెజవాడ మోహన్ రాజ్ 75 కేజీల కేటగిరిలో కాంస్య పతకం సాధించారని చెప్పారు. క్రీడల్లో విద్యార్థులందరూ రాణించాలని కళాశాలలో విశ్వవిద్యాలయం దానికి తగిన ప్రోత్సాహాన్ని అందించాలని వీసీ సూచించారు. విద్యార్థి మోహన్ రాజ్ ను రిజిస్ట్రార్ ఆచార్య జి సుధాకర్ మరియు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం అధికారులు అభినందించారు.

## వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం

### ప్రారంభించిన సి హెచ్ సి సూపర్డెంట్ డాక్టర్ సౌమ్య, వర్కింగ్ కమిటీ చైర్మన్,వైస్ చైర్మన్లు వెలుగుల నాని, బొల్లు చిన్నోడు

ప్రజాభూమి, ప్రత్తిపాడు,



గర్భిణీ స్త్రీలకు,రోగులకు దాహార్తి తీర్చేందుకు వివేకానంద సేవా సమితి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ సూపర్డెంట్ డాక్టర్ సౌమ్య మైఖేల్,వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని అన్నారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని సి హెచ్ సి సూపర్డెంట్ డాక్టర్ సౌమ్య మైఖేల్,వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని,వైస్ చైర్మన్ బొల్లు చిన్నోడు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్బంగా సి హెచ్ సి సూపర్డెంట్ డాక్టర్ సౌమ్య మైఖేల్ మాట్లాడుతూ ఎండ తీవ్రత రోజురోజుకి పెరుగుతున్నందువలన ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలు,రోగులు డీహైడ్రేషన్ కి గురి కాకుండా మజ్జిగ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వర్కింగ్ కమిటీ చైర్మన్ వెలుగుల నాని మాట్లాడుతూ ఎమ్మెల్యే సత్యప్రభ రాజా పిలుపు మేరకు ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రాన్ని గర్భిణీలు గర్భిణీ స్త్రీలు,రోగులు ఉపయోగించుకోవాలని కోరారు. వివేకానంద సేవా సమితి అధ్యక్షుడు మైరాల నాగేశ్వరావు మాట్లాడుతూ ప్రతి మంగళవారం చలివేంద్రం ద్వారా మజ్జిగ అందించడంతో పాటు ప్రతిరోజు పంచాయతీ కార్యదర్శి వర్మ సహకారంతో త్రాగునీరు ఏర్పాటు చేస్తున్నామన్నారు. అలాగే రానున్న రోజుల్లో ఆసుపత్రికి వచ్చే గర్భిణీ స్త్రీలకు దాతల సహకారంతో పౌష్టికాహారం అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కటారి దుర్గా మల్లేశ్వర సాగర్,బొల్లు మనోజ్ బాబు,వివేకానంద సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.



Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 11-12-124, Nawabpetcolony,3rd Division,Eluru - 534001.Andhra Pradesh and Published from D.NO. 11-12-124, Nawabpet colony, 3rd Division,Eluru - 534001, ANDHRA PRADESH. Editor :A.RAMAMOHANREDDY, Phone No. Cell : 9502116677